Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor: S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, SATURDAY, 19-9-42 ★ No. 159.

315454

ప్రభుత్వచర్యకు భారతీయ సభ్యుల ఆమోదము

గాంధి, కాంగ్రెసు నాయకులపై లామెంబరు ఆరోపణలు

డా॥ అంబేద్కరు అసెంబ్లీ ప్రాతినిధ్యసభ కాదన్నందుకు సభ్యులఆగ్రహం

ఆనేగారి ఆత్మసంతృప్తి

భారతశాసనసభలో రాజకీయ పరిస్థితి చర్చ ముగింపు

[మా ప్రత్యేక విలేఖరి]

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 18:—

"కొందనుత్రవ్వినందుకు ఎలుకైనా చిక్కలేదన్నట్లైంది" అన్నాడు ఆమెరికా పత్రికాప్రతినిధి యీ నాలుగురోజులు అసెంబ్లీలో చర్చ విన్నాక. నేటితో యీ చర్చ ముగిసింది.

చర్చ ధోరణివై సభ్యుల అభిప్రాయాలు

లాబీలోగూడా యీ చర్చల ఫలితం యేమి తృప్తికరంగా లేదని విమర్శించిరి. ప్రభుత్వసభ్యులు ప్రభుత్వవిధానాన్ని సమర్థిస్తూ ప్రతికూలవైఖరి నవలంబించటంవల్ల ప్రతిష్టంభనపరిష్కారానికి ఒక మార్గాన్ని అనుసరించటానికి యీ చర్చలో అవకాశం ఉన్నా లాభంలేకపోయిందని ఒక సభ్యుడనెను.

హోంమెంబరు జబ్బుగా ఉండటంచేత సభకు రాలేదు. కాని యివ్వాళ చర్చ ముగిసేరోజున భారతీయ ప్రభుత్వసభ్యుల చర్చలో పాల్గొనిరి. వీరైనా చివరరోజు వచ్చి "ఆగ్రహావేశకరమగు ఉపన్యాసము" లీయకుండా ముందే ఈచర్చలో పాల్గొన్నట్లయితే యుక్తంగా వుండేదని నేమనలిస్టు సభ్యుడు ఆక్షేపించవలసివచ్చెను.

డా॥ అంబేద్కరుగారి ప్రసంగం

డా॥ అంబేద్కరుగారు మాట్లాడేటప్పుడు ప్రతిపక్షసభ్యులు అడ్డుపడి సాగనీయకుండా చేసిరి. ప్రభుత్వసభ్యులు మిగతావారికి గూడా ఆప్రసంగం కష్టంగానే వుండెను. అప్పుడు తర్వాత ఆనేగారు యేదో సమాధానం చెప్పి ఆయనను రక్షించిరి. సుల్తాన్ అహమ్మద్ గారు సర్దాగా మాట్లాడుతూ ఈ సభలో విజ్ఞులు, దేశభక్తులు యెందరో వున్నారని చెపితే డా॥ అంబేద్కరుగారు అసెంబ్లీలోని అనధికారసభ్యులందరికీ గూడా కోపం వచ్చేటట్లు ఈ అసెంబ్లీ మూడేండ్లు మాత్రమే వుండేటట్లు యెన్నుకొనగా 9 ఏండ్లుండటంచేత ప్రజాప్రాతినిధ్యం వహించటంలేదనిరి. ఆయన వైస్రాయి కౌన్సిలు నిర్మాణాన్ని సమర్థిస్తూ యింతకంటె మంచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయటం సాధ్యంకాదనిరి. తరువాత మాట్లాడినవారంతా యీమాటలను సహించక బహుసుకుబదులు సమాధానం చెప్పిరి. హుసేనుభాయి లాజీగారు సభను రద్దుచేసి మళ్లీ యెన్నికలు జరిపి దేశంలో అభిప్రాయం యేవిధంగా ఉంటుందో తెలుసుకోండని సవాలుచేసిరి. నవాబు జఫారీ యాఖతలీగారు ప్రభుత్వంకంటె శాసనసభయే యెక్కువ ప్రజాంగీకారంతో ఉన్నదనిరి. బెనర్జీగారు యీసభ తొమ్మిదేండ్లుండటానికి బాధ్యత ప్రభుత్వంమీదనే వున్నదనిరి.

చర్చ ఫలితములు

ఈ చర్చ ఫలితములు రెండు విధాలుగా చెప్పవచ్చు. ప్రభుత్వవైఖరి చూస్తే యింతలో రాజకీయంగా క్రొత్తమార్గాన్ని అనుసరించే సూచన యేమిన్నీ లేదని స్పష్టమైనది. ఇకను ప్రజానియుక్తసభ్యులలో ముస్లిం లీగువారు పాకిస్థాన్ అంగీకరిస్తేనే రాజకీయ సమస్య పరిష్కార మవుతుందని స్పష్టం చేయటాని కీచర్చ ఉపయోగపడ్డది. "మస్లిములీగు సహకారం సంపాదించటానికి యేమిచేసి" రని వారు ప్రభుత్వమువారిని అడిగిరి. నేమనలిస్టులు యేదో విధముగా ప్రభుత్వమువారు రాజకీయసమస్య పరిష్కరించటానికి నిర్మాణమార్గము అనుసరించేటట్లు చేయాలని ప్రయత్నించిరి గాని అందుకు తగ్గవైఖరి ప్రభుత్వమునుంచి కనబడలేదు. ఈ చర్చ మూలంగా యే విధముగాను పరిస్థితి చక్కబడలేదనే చెప్పవలసి ఉంటుంది.

మానిర్ణయము సరియైనది

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:—

ప్రస్తుత స్థితి విషయమై భారతశాసనసభయందు నేడు జరిగిన నాల్గవనాటి చర్చయందు పాల్గొనుచు న్యాయశాఖ సభ్యుడగు సర్ సుల్తాన్ అహమ్మద్ గారిట్లు చెప్పిరి:—

ఆగస్టు 8 తేది నాతోడి కార్యనిర్వాహక సభ్యులతోకలిసి నేను గావించిన నిర్ణయమునకు చేనెప్పుడు దుఃఖపడలేదు. ఎందుకనగా మేము మా బాధ్యతలను సంపూర్ణముగా నడలిపేయవలసి యుండెను. లేదా మాపై గావింపబడియుండిన సవాలుకు లొంగవలసియుండెను. ఇప్పుడు మా నిర్ణయము సరియైనదని మాకు రూఢియైనది. ద్రోహకార్యములు చేయుటకు కాంగ్రెసు పేర సన్నాహములు జరుగుచున్నట్లు తెలియవచ్చెనని మేము జారీచేసిన తీర్మానములో తెలిపియుంటిమి. ఇందు విషయమై అప్పుడేవైనసందేహములున్నను, ఈ మధ్య జరిగిన సంఘటనలవలన ఆ యనుమానము లన్నియు తొలగిపోయినవి.

గాంధీలేఖకు వేచియుండవలెనను సూచన

రాజప్రతినిధివద్దనుండి మహాత్మునికి లేఖ వచ్చువరకు ఆగియుండవలసిన దని కొందరనుచున్నారు. కాని వెంటనే భారతదేశమునకు స్వాతంత్ర్యము కావలెనను కోర్కెతో శాసనోల్లంఘనము ప్రారంభింతుమను బెదరింపును చేర్చుట ఔచిత్యము కాదని మహాత్మునికి చాలమంది సలహా నిచ్చిరి. ఆ సలహాను గాంధిగారు పెడచెవిని బెట్టిరి. అందరిని బలవంతము చేయుటకు ఆయన పూనుకొనెను. వర్కింగు కమిటీలో ముఖ్యులున, సరసముగా ప్రవర్తింపగోరినవారునగు సభ్యుల సలహాను ఆయన నిరాకరించెను. ఈ శాసనోల్లంఘన మెట్టిదిగా నుండునో వర్కింగు కమిటీయందలి తీవ్రవాదులు నిర్వచించియుండిరి.

గవర్నర్ల సలహా

చర్య కైకొనుటలో ఆలస్యము జరిగినచో ఉపద్రవము కలుగు నని గవర్నరులు గూడ సలహా నొసంగిరి. ఈ సందర్భములలో వర్కింగు కమిటీ తీర్మానమును అ. భా. కాం. కమిటీ ధృవపరచిన తరువాత బాధ్యత గల యే ప్రభుత్వమైనను ఆలస్యము చేయవీలగునా? ఒక చేతిలో కోర్కెలను, మరియొక చేతిలో తుపాకిని చూపుపార్టీతో నెవ్వరైనను రాయబారములు చేయగలరా? దేశములో జరిగిన దానికి కాంగ్రెసువారు బాధ్యులుకారని యెవ్వరు చెప్పవీలు లేదు. కాంగ్రెసుకమిటీ తీర్మానముయొక్క తడి ఆరకపూర్వమే భారతదేశ మంతయు తగులబడుచుండెను. ఘోరదౌర్జన్య కార్యములు జరిగెను. కాంగ్రెసు మంత్రులు అధికారము వహించిన రాష్ట్రములలో ఈఅల్లరులు చాల తీవ్రముగా నుండెను.

సంస్కరణలవిషయమై యిప్పుడు ఆలోచింప వీలులేదు

స్థితిగతులను చక్కబరుచుటకు ప్రభుత్వమువారు సంస్కరణలను సూచింపలేదని కొందరనుచుండిరి. కాని తిరుగుబాటును యింకా అణచక ముందే ప్రభుత్వమువారు శాంతముగా కూర్చుని, నిర్మాణ కార్యక్రమము నెట్లు ఆలోచింపగలరు.

అదిగాక క్రిప్సుసూచనలు యింకను అమలులోనే యున్నవి. దురదృష్టవశమున వానిని నిరాకరించిరి. ఈ సూచనలను అంగీకరించి యుండినచో భారతదేశము కోరుచుండిన స్వాతంత్ర్యము వచ్చియుండెడిది. కాని రాజప్రతినిధి వీటో చేయుటను కారణమునను, ఇతర కారణములవల్లను వానిని నిరాకరించిరి. ప్రజాప్రతినిధుల స్తోభపున్నచో ఆచారములు వానియంతటనే యేర్పడును. శాసనగ్రంథములో నున్నంతి మాత్రమునచేత నవి ఆచారములుగా (కన్వెన్షనులు) నుండజాలవు.

శాసనసభ్యుల బాధ్యత

మరియు నిర్మాణము విషయమై సూచనలు చేయుటలో ప్రభుత్వమువారితోబాటు ఈసభవారికిగూడ బాధ్యతకలదు. అన్నిపార్టీలకు అంగీకారమగు సూచనలనుచేసి శాసనసభ్యులు తమ గృహములకు మరలివెళ్లదగుదురు. ప్రతిపక్షవర్గమువారు ఏకగ్రీవముగా సూచనలు చేయుచో యే ప్రభుత్వము నిరాకరింపజాలదు. పార్టీలమధ్య ఒడంబడికయున్నను లేకపోయినను ప్రభుత్వమువారు బలవంతముగా నొక రాజ్యాంగ విధానమును అమలు చేయకలెననుట న్యాయముకాదు. ప్రజ లందరు ఏకీభవించినగాని జాతీయప్రభుత్వ మేర్పడజాలదు.

యుద్ధములో సంపూర్ణముగా తోడ్పడుట ఈ జాతీయప్రభుత్వ ప్రధానోద్దేశ్యముగా నుండవలెను. సాధ్యమైనంత త్వరలో దేశమునకు స్వాతంత్ర్యము కావలెనని యే మాయుద్దేశ్యము. ఇందుకు తోడ్పడుటకే మేమిచ్చుట నున్నాముకాని గొప్ప పార్టీలవారికి ఒడంబడిక కుదురకముందే బ్రిటిషువారినుండి మనము స్వాతంత్ర్యము పొంద వీలైనను, దేశములో అరాజకము, అంతఃకలహములు యేర్పడి, జపానువారిక్రింద మనము బానిసలుగా నుండుట తటస్థించును. ఇందుకు మేమెంతమాత్రము అంగీకరింపము.

సయ్యద్ గులాము భీక్ నరాంగ్

ముస్లిమ్ లీగుపార్టీ డిప్యుటీ నాయకుడగు సయ్యద్ గులామ్ భీక్ నరాంగ్ గారిట్లు చెప్పిరి:—

అల్లరులనుగురించి హోంమెంబరు సమగ్రమైన ప్రకటనచేసెను. ప్రభుత్వమువారు తమ విధులనువదలి అల్లరులను దౌర్జన్యరహితసహాయ నిరాకరణముతో నెదుర్కొన వీలు

(3-వ పేజీ చూడుడు)

లాంచీవద్ద జపాను అపజయం

వూయీపట్టణం చైనాసేనలు తిరిగి ఆక్రమించినవి

చుంకింగు, సెప్టెంబరు 18:—

చికియాంగు పరగణాలోని 'వూయీఅను పట్టణమును' జపానుసేనలు పట్టుకొనెను. ఎంత కష్టనష్టములకైనా ఎదురొడ్డి వూయీ పట్టణమును తమవశములోనే ఉంచుకొనెదమని జపానువారు అన్నారు. ఇప్పుడా వూయీని చైనాసేనలు ఆక్రమించెను. సోమవారంనాడు ఆక్రమించెను.

చికియాంగు పరగణాముఖ్యపట్టణమైన కిన్వాచుట్టును చైనాసేనలు చేరుచున్నవి.

కిన్వాకు ఈశాన్యంగా ఉన్న లాంచీ వద్దకు కూడా చైనాసేనలుచేరెను. ఆ చైనాసేనలమీద జపానుసేనలు ఎదురుదాడి సాగించుచున్నవి కాని జపానుసేనలు వెనుకకు తరుమగొట్టబడెను.

హాంకోలో జపానుసేనలు కేంద్రీకరింపబడుట

చికియాంగుకి యాంగ్సీ రంగములో నుండి వచ్చిన జపానుసేనలు హాంకో నగరమందు కేంద్రీకరింపబడుచున్నవి. పాంగైలో 2 జపాను డివిజనుల సేన చేర్చబడియున్నది. హాంకోలో ఇదివరకు చేర్చబడిన సేనలే కొన్ని పాంగైకు రప్పింపబడియుండవచ్చును. రెండువారాలక్రిందట యీసేన హాంకోలో చేర్చబడియుండెను. ఇప్పుడు హాంకోనుండి పాంగైకు చేర్చబడిన యీసేన పాంగైనుంచి ఎచటకు పంపబడునో తెలియుటలేదు.

లాంచీనుండి జపానుసేన పూకియాంగు పోవును

లాంచీలోఉన్న జపానుసేన అచటినుండి పూకియాంగుపై పుకు పోవలెనని యత్నించుచున్నది. లాంచివద్ద కొన్ని ఎత్తయిన ప్రదేశాలను చైనాసేనలు ఆక్రమించెను. కిన్వానగరమును చేరుటకు చైనాసేనలు ముందుకు వచ్చుచున్నవి. చికియాంగుకియాంగ్సీ రైలుమార్గముమీద కిన్వాపట్టణము కలదు. ఈ రైలుమార్గానికి 11 మైళ్లదూరంలో చైనాసేనలుకలవు.

మడగాస్కరులో పోరాటం సాగుచున్నది

ముఖ్యనగరానికి 75 మైళ్ల దూరంలో బ్రిటిష్ సేనలు

లండను, సెప్టెంబరు 18:—

విచీప్రభుత్వపు వలసరాజ్య శాఖాకార్యదర్శి శుక్రవారంరాత్రి ఈ క్రింది విధంగా ప్రకటించెను. "ఇవాళ వుదయం 7 గంటలకు బ్రిటిషువారు విశేషసైన్యంతో దాడి ప్రారంభించి అంటానానారివోకు 75 మైళ్ల దూరంలో వున్న అంకాబోబు అనే ప్రదేశాన్ని చేరుకున్నారు. ఉదయం 9 గంటలకు బ్రిటిషు యుద్ధనావలు తూర్పుతీరంలో టామాటవాకు ఎదురుగా కనుపించి సేనలను దింపినవి."

రాయబారములు విఫలమగుట

లండను, సెప్టెంబర్ 18:—

మెడగాస్కర్‌లో బ్రిటిషు ఫ్రెంచి రాయబారములు విఫలమైనట్లు లండనులో నేడు సాధికారప్రకటన వెలువడ్డది. తూర్పు ఆఫ్రికాయందలి బ్రిటిషుసేనాని ఈ క్రింది ప్రకటనను చేసెను. 17 తేది జరిగిన సమావేశంలో ఫ్రెంచిప్రతినిధులు మా షరతులను అంగీకరించలేదు. పోరాటం సాగుతూనే వున్నది.

ఈజిప్టుయుద్ధం

టోబ్రూకువై బ్రిటిష్ విమానదాడి

కైరో, సెప్టెంబరు 18:—

టోబ్రూకుపై బ్రిటిషు విమానాలు గురువారంరాత్రి బాంబులువేసెను. అచటి లేవులమీద సూటిగా బాంబులుపడెను. అచటి లేవులోనున్న నావలపై బాంబులుపడి మంటలు లేచెను.

హల్ఫయాకనుమమార్గంమీద కూడా బాంబులు వేయబడెను. ఎల్ డాబాప్రాంతంమీద కూడా బాంబులు వేయబడెను.

యుద్ధరంగంలో ఇసుకదుమారములు హెచ్చుటవల్ల విమానసంచలనం తగ్గినది. 16 తేదీ రాత్రి ఒక జర్మనువిమానం పడగొట్టబడెను. నిన్నటిదినం మరొకటి పడగొట్టబడెను. చాలా శత్రువిమానాలు చెడగొట్టబడెను మన గస్తీ పటాలములు శత్రువులు కాములమీదికిపోయి అచట పనిచేయుచున్న శత్రుసైనికులను చెదరగొట్టెను.

రష్యా-జపాను

తాటస్థ్యమును జపాను పాటించును

క్రొత్తవిదేశాంగమంత్రి ప్రకటన

టోకియో, సెప్టెంబరు 18:—

జపానుదేశపు క్రొత్త విదేశాంగమంత్రియగు మసయూకీటానీగారు పత్రికావిలేఖరుల సమావేశములో ఇట్లు చెప్పిరి:—

"ఉభయదేశములమధ్య గల తాటస్థ్యపు ఒడంబడిక ననుసరించి జపానుపట్ల రష్యా తటస్థముగా నుండువరకు రష్యాపట్ల జపాను తటస్థముగా నుండును. పూర్వపు జపాను విదేశాంగమంత్రి అనుసరించుచుండిన వైఖరి మారదు."

సైనికాధికారి ప్రకటన

కేంద్రస్థానమున నున్న జపానుసైనికాధికారి పత్రికావిలేఖరులతో చెప్పిన మాట:—

"రష్యా మాయెడల తటస్థముగా నుండువరకు ఉత్తర ఆసియాలో ఒడిదుడుకులు ఏర్పడవు."

తూర్పురష్యాపై జపానుదండెత్తదనుట, పైవాగ్దానముల సారాంశము.

కొత్త జపాను విదేశాంగ మంత్రి నియామకం

టోకియో, సెప్టెంబరు 17—

జపానులో ప్రచురణశాఖా మండలికి ప్రెసిడెంటగు మసాయూకీటానీగారు జపాను విదేశాంగ మంత్రిగా నియమింపబడిరి. టోగోగారు నాజీనామా యిచ్చిన తర్వాత విదేశాంగి వ్యవహారములనుకూడా ప్రధాన మంత్రియగు టోజోగారే చూచుచున్నారు. టానీగారు విదేశాంగవ్యవహారములనుచూచుటయేగాక ప్రచురణశాఖా మండలికి ప్రెసిడెంటుగాకూడా వ్యవహరించు చుందురు.

లాసర్తిలో సైనికులు తుపాకులు ప్రేల్చుట

పాట్నా, సెప్టెంబరు 18:—

మహాబాదుజిల్లాలో లాసర్తి యందు ఒక చౌకీదారు నాయకత్వమున సైనికులపైబడిన జన సమూహము మీద సైనికులు తుపాకులు ప్రేల్చిరి. చౌకీదారు సహా ఆరుగురు మరణించిరి. అయిదు మందికి గాయములు కలిగెను. ఈ సంఘటన తప్ప రాష్ట్రమంతట్టి అల్లరి జరుగలేదని ప్రభుత్వ ప్రకటన తెలుపుచున్నది.

తిరువాన్కూరు యూనివర్సిటీ కాలేజి

తిరువనంతపురం, సెప్టెంబరు 15:—

ఓణం సెలవులతరువాత తిరువాన్కూరు యూనివర్సిటీ కాలేజి మామూలుగా తెరువబడి పనిచేయ దొడంగెను. ఒక విద్యార్థి అల్లరిచేయ ప్రయత్నించెనుగాని యితరులు ఆతనిమాట వినలేదు. (అ. ప్రె.)

ప్రభుత్వము-పత్రికలు

వార్తలపరిశీలన యేర్పాట్లు

ఢిల్లీచర్చల ఫలితములు

మద్రాసు, సెప్టెంబరు 16:—

అ. భా. పత్రికా సంపాదకుల సంఘాధ్యక్షులగు శ్రీ. శ్రీనివాసన్ గారు యీ క్రింది విధముగా ప్రకటించుచున్నారు:—

ఢిల్లీలో ఆగస్టు చివరవారంలో జరిగిన అ. భా. పత్రికా సంపాదకులసభ స్థాయిసంఘం సమావేశమునందు భారతప్రభుత్వమువారు ఆగస్టు 8వ తేదీని ప్రచురించిన వార్తాపరిశీలనా సూత్ర నిబంధనలనుగురించి ప్రభుత్వమువారితో జరిగిన చర్చల వివరములను ప్రచురించలేదని కొందరు ఆక్షేపించగా చూచితిని. ఢిల్లీలో జరిగిన యేర్పాటులను రాష్ట్రప్రభుత్వములు ఆచరణలో బెట్టుటలో కొంత ఆలస్యం జరిగినది. భారతప్రభుత్వంవారు రాష్ట్రప్రభుత్వాలకు తిరిగి జ్ఞాపకంజేసినట్లును, ఢిల్లీ యేర్పాటులనుగురించి ఒక ప్రకటన జేయనున్నట్లును సర్ రిచర్డ్ టాటా స్వామిగారు నాకొక టెలిగ్రాం పంపిరి. ఢిల్లీ చర్చలు యేవిధంగా జరిగెనో అప్పుడు ప్రభుత్వానికి మాకు జరిగిన యీక్రింది ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల తెలియగలదు.

ప్రభుత్వంవారికి స్థాయిసంఘం లేఖ

ఢిల్లీలో ఆగస్టు 24 తేదీ జరిగిన అ. భా. పత్రికా సంపాదకసభ స్థాయిసంఘంవారు 25వ తేదీని భారతప్రభుత్వం హోండిపార్టుమెంటువారి కొక లేఖ పంపుతూ యీక్రింది సంగతుల తెలియజేసిరి.

1. పత్రికలపై క్రొత్త నిరోధములను పెట్టుటకుముందు సంప్రతించకుండా ఉండటం ఢిల్లీ ఒడంబడికకు విరుద్ధం.

2. నిరోధాలు అసంఖ్యాకంగా ఉన్నవి. ఒక రాష్ట్రంలో ఉన్నట్లుగా యింకో రాష్ట్రంలో లేదు.

3. పత్రికలు ప్రజల యోగక్షేమాలను, పౌరుల హక్కులను రక్షింప వహించి కర్తృత్వము నెప్పుడును వదులుకోజాలవు.

4. ఢిల్లీ ఒడంబడిక నిలవవలెనంటే నిరోధాలన్నింటిని రద్దుచేయవలెను.

5. ఈ నిరోధాలవల్ల చాల పత్రికలు ఆపుదలచేసినందుకు చాలవి నారమగుచున్నది.

6. ఈ మధ్య ప్రభుత్వమువారవలంబించిన చర్యలతో ద్వేషభావ మితోధికము గాకుండ వాటిని రద్దుచేయవలెను. అందుకు స్థాయిసంఘముతో కలసి ఆలోచించి యేమైన సవరణలు చేయవచ్చునేమో చూడవలెను.

హోం మెంబరుతో చర్చ

ఈ లేఖ మీద ప్రభుత్వమువారు స్థాయిసంఘ సభ్యులు వచ్చి తమతో అందలి అంశములను గురించి చర్చించవచ్చునని తెలియజేయగా కొందరు సభ్యులు రాయబారము పోయిరి. అపుడు స్థాయిసంఘము, ఉప

(2-వ పేజీచూడుడు)



ఎ. టోష్ అండ్ సన్సు : : కలకత్తా.



ఈరోజు అమ్ముటకు సిద్ధంగా వున్నవి

ఎ. ఆర్. పి. స్టిరప్ పంపులు

ప్రభుత్వంవారి ఆమోదంబడసి వారిచే వెల నిర్ణయింపబడ్డవి



ఈ దిగువచోట్ల దొరకును

ఆర్కోణం	కడలూరు	తంజావూరు
బెజవాడ	మద్రాసు	తిరుచినాపల్లి
బ్రిటిష్ కొచ్చిన్	మధుర	తూత్తుకుడి
కల్లికోట	మంగళూరు	విశాఖపట్టణము
కాకినాడ	ఉదకమండలము	విజయనగరము
కోయంబత్తూరు	రాజమండ్రి	.....
కంజీవరం	సేలం	.....

మీ యింటిని, కుటుంబాన్ని, మిత్రులను రక్షించుకొనుటకు స్టిరప్ పంపు నొకదాన్ని కొనండి.

యుద్ధంలేని రోజుల్లో అవి కార్లను కడగటానికి, తోటలకు నీళ్లు చల్లడానికి దోమల్ని పోగొట్టటానికి మొదలైనపనులకు ఉపయోగపడును.

ఇతర వివరాలకు:

సెల్వాన్ ట్రేడింగ్ కంపెనీ,

"గోపాల్ బాగ్" పోస్టుబాక్సు 707, మద్రాసు.

లేక

ప్యారీ అండ్ కో., లిమిటెడ్,

"దేరహౌస్" పోస్టుబాక్సు 12, మద్రాసు.

S.P. 3

కావలెను

జిల్లాబోర్డు ఉన్నత పాఠశాలలలో నెలవు ఖాళీకిగాను నెలకు రు 65-0-0 ల వేతనముపైన ఒక టయిస్టు (ఫీజిక్సు) యిల్. టి. లేక టి. యి. డి. కావలెను. దర్ఖాస్తులు తక్షణమే పంపుకోవలయును.

(సం.) బి. వి. సుబ్బారెడ్డి,
ప్రెసిడెంటు, కర్నూలుజిల్లాబోర్డు.

ప్రైతంమీద, అలవెన్సుమీద జిల్లా జడ్జిపై జడ్జి కావాలి. చురుకుదనం, పలుకుబడి వున్నవాళ్లు దరఖాస్తులు పంపుకోవచ్చును. వ్యాపారం సంపాదించుటలో అనుభవం వున్నవాళ్లయితే మంచిది.
వివరాలకు: బ్రాంచి సెక్రటరీ,
ఎంపైర్ ఆఫ్ యిండియా లైఫ్ అస్యూరన్సుకంపెనీ, లిమిటెడ్. 19, రామస్వామివీధి, త్యాగరాయనగరం.

ప్రకటనలు

నేను రాజమండ్రి నుండి బయలుదేరి బెజవాడకు వుదయమునకు వచ్చు బండిలో వచ్చుచుండగా రైలులో నా తాలూకు పరుపు, నలుపురంగు గల చిన్న సూటుకేసు పోయినది. అందు వుత్తరముల ఎగిమెంటు కాగితములు, నోటుపుస్తకములు, మంగుసీసాలు వున్నవి. అది దొరికినవారు నాకు తెలియపర్చినయెడల వారికి బహుమతి యొసగబడును.

బెజవాడ, 18-9-42. } కూర్మన్న చినకొండయ్య, C/o కె. ధర్మారావు, కేసాయిమిట్టా, రాజమండ్రి.

వేలము అమ్మకము

హెచ్. హెచ్. అబ్దుల్ అజీజ్ నాహెబ్ అండ్ కంపెనీ, యిన్సాల్వెన్సీ ఐ. పి. నెం. 37 ఆఫ్ 1942 మెసర్సు మధ్రాస్ అండ్ కంపెనీ, ఆక్షనర్లు, మద్రాసు జార్జిటౌను, నెం. 23, గోడౌన్ స్ట్రీటువద్ద, హెచ్చుపాటుకుడ్డులు, వాయిల్సు, మల్లులు, చీటీలు, కోటుగుడ్డలు, చొక్కాగుడ్డలు, ఇనపపెట్టె, ఫర్నిచరు వగైరాలు, ది 1942 యగు సెప్టెంబరు 26-వ తేదీ శనివారం నాడు మొదలుకొని, ప్రతిదినము ఉదయం 11 గంటలకు బహిరంగంగా వేలం జేస్తారు.

క్యాటలాగుకు, యితర వివరాలకు, మెసర్సు మధ్రాస్ అండ్ కో., ఆక్షనర్లు, 2/18, మౌంటురోడ్డు, మద్రాసునకు వ్రాసుకోండి.

నోటీసు

అనంతపురం జిల్లాకోర్టు
O. P. 48/42.

అర్జీదారు:—(1) యస్. రాజమ్మ widow of late S. John Moses, (2) ఎస్. భాస్కర్ జాన్, మైనర్ నిరేవాడ తల్లి యస్. రాజమ్మ School Mistress బోర్డు ఎలిమెంటరీ స్కూలు, ధర్మవరం.

వై O. P. 48/42 నెంబరులో అర్జీదార్లు late S. John Moses కు రావలసిన National Insurance amount Rs. 1030/- లు తమకు రావలెనని Succession certificate కుగాను అర్జీ దాఖలు చేసియున్నారు. ఎవరికైనను ఆక్షేపణయున్నయెడల 29-9-42 న కోర్టులో హాజరై తెలుపుకోవచ్చును.

ఆర్. హనుమంతరావు,
B.A., B.L., అర్జీదార్ల వకీలు.

జాతీయ పుస్తకాలు

భారతీయనాగరికత, ఆఖిలాంధ్రతత్వము: వేదకాలంనుండి మన దేశపు యావత్తు సంస్కృతి చరిత్ర, అందలి పరిణామములు వివరింపబడినవి.

1-వ భాగం (చరిత్రభాగం)	రు 1-0-0
2-వ ,, (ఇప్పటిస్థితి, సమస్యలు)	0-12-0
రెండుభాగాలు కలిపి ఖాదీబైండు	2-0-0
జగత్కథ (సృష్టి మొదటినుండి ప్రపంచమంతటి చరిత్ర (కాలిబైండు)	2-8-0
నెహ్రూలు చరిత్ర (240 పుటలు) మోతీలాలు, జవహర్లాలు చరిత్ర	0-8-0
మౌలానా అబ్దుల్ కలాం ఆజాదు చరిత్ర (ప్రతి అన్నియు సచిత్రములు)	0-4-0
నిర్మాణ కార్యక్రమం (గాంధీ అంతర్జాతీయ ప్రసంగాలు గల పుస్తకము తెలుగు)	0-2-0
జమీందారీ కమిటీ రిపోర్టు	0-4-0

కొ. శతకోపం,
వకీలు, కాకినాడ.

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ భాద్రపదము॥ ఏకాదశి 1942 సం॥ సెప్టెంబరు 20 ఆదివారం
ఆ॥ ఏ॥ రా॥ 1-49 ఉ॥ సా॥ 4-8 వర్జ్యం రా॥ 7-56 మొ॥ 9-26 కు.

శు॥ ద్వాదశి సెప్టెంబరు 21 సోమవారం
పో॥ స్వా॥ రా॥ 11-43 త్ర॥ ప॥ 2-42 వర్జ్యం సా॥ 6-38 మొ॥ 8-4 కు.

ఆంధ్రపత్రిక

1942-వ సం॥ సెప్టెంబరు 19 తేది శనివారము

శాసనసభా నాటకము

దేశమునందలి రాజకీయ పరిస్థితుల గురించి నాల్గుదినములక్రిందట భారతశాసనసభలో ప్రారంభమైన చర్చ నిన్నటితో ముగిసినది. ఈ చర్చనలన ప్రభుత్వమువారికి గాని, ప్రజలకుగాని ఏవిధమగు ప్రయోజనమును కలిగినటు లగనుపించదు. ప్రభుత్వ సభ్యులు తామనుసరించుచున్న నిర్బంధ విధానమును శాసనసభ ఆమోదించుచున్నదని చూపుటకే ఈ సభను ప్రత్యేకముగ, మొదట అనుకొనినదానికంటె ముందుగ, సమావేశపరచిరి. కాని తుదకు ప్రభుత్వ ప్రతిపాదనపై ఆ మోదసూచకమగునిర్ణయమునుపొందునట్టి ప్రయత్నము గావింపక వదలివేసిరి. కాంగ్రెసు సభ్యులు పాల్గొనకపోవుటచే, ప్రజాప్రతినిధులసంఖ్య దుర్బలమైయున్న ప్రస్తుత సమయమునగూడ, అధికారవర్గము తమ చర్యలకు శాసనసభామోదమును పొందజాలకపోవుట "పరాజయము"గనే పరిగణింపవలెను.

ఈ చర్చలను గమనించుచున్నవారికిది యంతయు విషాదనాటకముగ గనుపించుట సహజము. ఈ దేశమునందలి అశాంతి కంతకును మూలకారణము, బ్రిటిషు ప్రభుత్వ వైఖరి. బ్రిటను తన వైఖరిని మార్చుకొని భారత స్వాతంత్ర్యము నంగీకరించినదేగాని ఈ యశాంతి తగ్గదు. భారతశాసనసభలో ప్రభుత్వ చర్యలను సమర్థించుటకు లేచి నిలిచిన రాజప్రతినిధి కార్యవర్గ సభ్యు లెవ్వరకును, బ్రిటిషుప్రభుత్వవైఖరిని మార్చుట కావంతైన అధికారము లేదు. రాజప్రతినిధియు ఆతని కార్యవర్గమును గూడ "బ్రిటిషు ప్రభుత్వమునకు లోబడి పనిచేయవలసిన నబాబ్ధిశేటు శాఖ." కు చెందినవారు కనుక ఈ కార్యవర్గ సభ్యులు, బ్రిటిషు యజమానుల చర్యలతరపున "వకాల్తా" పుచ్చుకొని సమర్థించుటతప్ప స్వతంత్రించి వ్యవహరించుటకు వీరి కెట్టిఅధికారమును లేదు. అందుచే, వీరిలో చర్చలవలన గల్గు ప్రయోజనమెద్దియు నుండదు. ఇదివరకటికంటె గూడ, నీ విషయము గతనాల్గు రోజులలో శాసనసభయందు జరిగిన చర్చలవలన మరింత స్పష్టమైనది. ఈ చర్చయందు పాల్గొనిన సల్గురు ప్రభుత్వసభ్యులును నిర్బంధచర్యలసమర్థించిరి గాని- రాజ్యాంగప్రతిష్టంభనను పరిష్కరించుటకు ప్రయోగపడు సూచనను ఒకటియైనను గావించియుండలేదు.

ప్రభుత్వమువా రవలంబించుచున్న నిర్బంధచర్యల గురించి, హోంమెంబరు చులకనచేసి వర్ణించుటకు ప్రయత్నించినను, అతికఠిన మగు పద్ధతుల ననుసరించుటకు అధికారు లేమాత్రమును సంకోచించుట లేదని, ఆతని ఉపన్యాసముపలననే నెల్లడియగుచున్నది. నిరాయుధులగు గుంపుల "చెదరగొట్టు"టకు పోలీసులచేతుపాకులు ప్రేల్చించుటయు, సైనికుల నుపయోగించుటయు సామాన్యమైపోయినది. రెండు మూడు చోట్ల విమానములగూడ నుపయోగించితిమని మేక్సువెల్లుగారే అంగీకరించిరి. ఈ కాల్పులవలన ప్రజలలో నెయ్యిమందికైగా హతులైరని అధికారుల లెక్కలే తెలుపుచున్నవి. వారి లెక్కలోనికి రానివారింకను నెందరుందురో తెలియదు. "అల్లరుల నణచుట"యందు స్థానికాధికారుల కొసగబడిన స్వేచ్ఛవలన, ఎంతటి చర్యలు జరుగవచ్చునో ప్రభుత్వ సభ్యులూహించుకొనజాలని విగాదు. ఒకపోలీసు అధికారి, సర్ మాధవరావు దేశపాండేగారిచే బలవంతముగ నాగపురమువీధులలో చెత్తను ఎత్తి పారవేయించెననిని యోగిగారు వెల్లడించిరి. సర్ మాధవరావుగారిసందర్భమున నియారోపణ నిరాధారమైనదని ఆనీగారు ప్రకటించినను, అంతకంటె తక్కువ ప్రముఖులైన మర్యాదస్థులగు ప్రజలనేకులు, అధికారుల "జులుం"నకు గురియగుచుండిరను విషయమును ప్రభుత్వమువారైనను కాదనజాలరు. ప్రభుత్వమువారి చర్యలను ఉపేక్షించి యూరకొనినకొలదియు, ప్రజాబాహుళ్యమున, అధికారవర్గముపై తీవ్రమగు ప్రతికూలాభిప్రాయమును వ్యాపించుట సహజము. తాత్కాలికముగ నీ కఠిన చర్యలనలన, శాంతి నెలకొనినటులు కనుపింపవచ్చును. కాని నిజమగు శాంతిని ఈ కఠిన చర్యలు, మరింత దూర మొనర్చునే గాని, దగ్గరకు తేజాలవు.

భారతజాతీయ వాంఛితము సఫలపరచుట కెట్టి ప్రయత్నములు గావింపకుండ కేవలము నిర్బంధ విధానముమీదనే ఆధారపడుట చాలప్రమాదకరము. ఇంతవరకును బ్రిటిషు వైఖరిని బలపరచుచున్న ముస్లింలీగు గూడ ఈ పద్ధతిని తీవ్రముగ నాక్షేపించుచున్నది. ముస్లింలీగు అధ్యక్షులగు జిన్నాగారి చర్చయందు పాల్గొనకుండ ముఖము తప్పించినను, చర్చలు ప్రసంగమును విమర్శించుచు "బ్రిటిషు ప్రభుత్వము, కాంగ్రెసును కొట్టుటకు మాత్రమే లీగును ఉపయోగించుకొనుచున్నదే గాని, మహమ్మదీయ వాంఛితముల సఫలపరచు నుద్దేశ మెక్కడను లేదు"ని ఖండించిరి. శాసనసభ చర్చలలో, లీగు కార్యదర్శి యగు లియకత్ ఆలీఖాన్ గారును, జఫరుల్లా ఖాన్ గారును గూడ, పరిపాలనాధికారమును వెంటనే మిగిలిన భారత రాజకీయపక్షముల కప్పగింపవలెననియు, అట్టి అధికారమును స్వీకరించుటకు ముస్లింలీగు సిద్ధముగనున్న దనియు ప్రకటించిరి. ఇతరపక్ష ప్రతినిధులు గూడ అట్టి అభిప్రాయమునే వెలిబుచ్చిరి. అందుకు ముందుగ, వివిధరాజకీయ పక్షములు తమలో తాము ఏకీభావము కుదుర్చుకొనవలె ననియు ప్రభుత్వపు లామెంబరు "చిలుకపల్కుల"వలె నుచ్చరించుటవలన ప్రయోజనము లేదు. దేశరక్షణకు గాను, ప్రజలయందట్టి ఏకీభావము కుదుర్చుట ప్రభుత్వపు విధి. వారావిధిని హృదయసామీగ నిర్వర్తింపనిచో, బ్రిటిషు ప్రభుత్వమునకును, భారతదేశమునకును గూడ తీరని అపచార మొనర్చినవారయ్యెదరు.

తూర్పు రష్యా నుండి స్టాలినుగ్రాడుకు సేనలు

స్థితిగతులు చాలా విషమముగానే యున్నవి

నగరవీధులలో భయంకరమగు పోరాటము

మాస్కో, సెప్టెంబరు 18:—

స్టాలినుగ్రాడు రక్షణకై తూర్పురష్యాయగు సైబీరియా నుండి కొన్ని సేనలు వచ్చినవి. మరికొన్ని వచ్చుచున్నవి.

స్టాలిన్గ్రాడు రంగం

మాస్కో, సెప్టెంబరు 18:—

జనుక తూర్పుప్రాంతమునుండి తెప్పించిన రష్యనుసేనలే మాస్కోపై జర్మనుదాడిని ఎదుర్కొనెను. మాస్కో సమీపగ్రామమగు బోరోడినోవద్ద యెయ్యి జర్మనుటాంకులను 25 వేల జర్మను కాల్బలమును ధ్వంసముచేసెను. ఇప్పుడును ఈ రష్యనుసేనలు స్టాలిన్గ్రాడును విపత్తునుండి తప్పింపవచ్చును. వీటికి నలికాలములో యుద్ధముచేయుట అవలీల.

జర్మను విమానబలము ఈ క్రొత్త రష్యనుసేనలు రాకుండ బాంబులువేసి అడ్డగించియు ప్రయోజనము పొందలేదు.

స్టాలిను ఉత్తరువు- రష్యనుల తిరుగుదాడి

రష్యను సైనికాధికారవర్గ నాయకులను స్టాలిను, స్టాలిన్గ్రాడు వద్ద తిరుగుదాడులు ప్రారంభించి శత్రువును వెనుకకు నెట్టివేయవలెనని ఉత్తరువు చేసెను. నగరసమీపములో నున్న ఒక్కొక్క కొండను తిరిగి పట్టుకొనవలసినదని తెలియబరచెను. తదనుగుణముగా నిన్న రెండు చోట్ల తిరుగుదాడులు కొనసాగినవి. రష్యను కాల్బలములేకాక టాంకుదళములు కూడ వీటిలో పాల్గొనెను.

నగర ఉత్తరభాగము

రష్యను ప్రకటనలో ఇట్లు కలదు:—

"నగర ఉత్తరపుసరిహద్దున, యుద్ధము బాగా తీవ్రతపహించెను. అచ్చటినుండి బయలుదేరి కొంత శత్రుసేన టాంకుల సహాయముతో చాలా వీధులను ఆక్రమింప గలిగెను. కొన్ని వీధులను రష్యనులు తిరిగి స్వాధీనపరచుకొనిరి. నగర మునకు పలుపనున్న కొండలను వశపరచుకొనుటకు శత్రువు చేసిన ప్రయత్నము విఫలమగుటతో పాటు రెండు శత్రు పటాలములు సర్వనాశనమైనవి. నగరములో ఒక వీధిలో 500మంది జర్మనులు హతులైరి. ఇంకొక వీధిలో రెండు కంపెనీల జర్మనుసేన రూపు లేకుండపోయెను."

రాయిటరు ప్రత్యేక విలేఖరివృత్తాంతము:—

"ఉత్తరపు సరిహద్దులో క్రొత్తగా శత్రువుగావించిన దాడులు మళ్లింపబడినవి. వీధులలోను భవనములలోను ఉభయ పక్షముల వారును కత్తి తుపాకులతో పోరుచుకొనుచున్నారు.

జర్మను విమాన విధ్వంసకఫిరంగుల నష్టము

జర్మనులు తామాక్రమించినవీధులలో ఉంచిన విమానవిధ్వంసక ఫిరంగులపైగా రష్యను టాంకులు నడిచి వాటిని నుగ్గునూచ యొనరించెను. ఇట్టిఫిరంగులు 48 ధ్వంసమయ్యెను.

శత్రువుపెద్ద బారుఫిరంగులను వాడుట

అత్యధికసంఖ్యాకమైన టాంకులతోను సేనలతోను, విమానములతోను హింసించుటతో తృప్తిపడక శత్రువు స్టాలిన్గ్రాడులోని రష్యను సేనలపై దూరమునుండి పెద్దబారు ఫిరంగులను గురిపెట్టెను. స్టాలిన్గ్రాడు సంరక్షక సైన్యములకు అన్నివిధముల కష్టము లెక్కువనుచున్నవి.

జర్మనుల జాగ్రత్త

రష్యనులు తిరుగుదాడులు మొదలుపెట్టుదరను భయముతో శత్రువు తాను జయించిన నగరభాగములకు రష్యనులు రాగల రోడ్లలో టాంకువిధ్వంసక ఫిరంగులనుంచుచున్నాడు. చిన్నచిన్న కోటలను నిర్మించుచున్నాడు.

యుద్ధతీవ్రత

జర్మనులు ఇళ్లలో దాగికొని వీధులలోను రోడ్లలోను పోవు రష్యనుసేనలపై గురిపెట్టి సులువుగనే నిచ్చలవిడిగా మరఫిరంగి గుండ్లు ప్రయోగించిరి.

జర్మను సైనికులకు బహుమానములు

నగరమును పట్టుకొనినచో, జర్మను సైనికు లిష్టమువచ్చినట్లు ప్రజలడబ్బు దోచుకొనవచ్చునని యు, రష్యనుప్రజలను ఇష్టము వచ్చినట్లు చేయవచ్చునని యు జర్మనులకు అధికారులనుమతించిరి.

శత్రుశవముల కుప్పలు

నిన్న ప్రొద్దుగ్రుంకునప్పటికి వీధులనిండ శత్రువుల శవములకుప్పలు పడియుండెను.

తూర్పురష్యనుండి కొన్ని సేనలు

రష్యనులకు ప్రమాదస్థితి

కొని మొత్తంమీద స్థితిగతులు రష్యనులకు చాలా ప్రమాదకరముగా నున్నవని ఇజ్వెస్టియా అను రష్యనుపత్రిక వ్రాసెను.

క్రొత్త జర్మనుబలములు

విమానములమీద జర్మనులు క్రొత్తసైనికులను కొనివచ్చి నగరసరిహద్దులవద్ద దింపుచున్నారు. డాన్‌నదిదాటి రోడుమార్గముగా జర్మను ఫిరంగులపంక్తులు విధి విరామములేకుండ ఇచ్చటికివచ్చి చేరుకొనుచున్నవి. క్రొత్తగావచ్చిన రష్యను సేనలకును జర్మనుసేనలకును భీషణమగు సమరము తప్పదు.

కాకసస రంగం

కాకసస మాస్కో లెనిన్గ్రాడు రంగములనుకూడ తూర్పు రష్యా సేనలను తెప్పించుచున్నారు.

కాకసస పశ్చిమభాగములో నవరాసిస్కునుండి టుయెప్సీ రేవుపంకకు త్రోసుకొనివచ్చు శత్రుసేనలు మూడులోయలనుండి వెనుకకు తగ్గవలసివచ్చెను.

కాకససతూర్పుభాగమున మజ్దాక్ ప్రదేశములో కెరెక్ నదిచక్షిణతీరమున పురోగమనంసాగించి గ్రాన్నీ పెట్రోలు గనులను పట్టుకొనుటకు జర్మనులు త్వరపడుచున్నారు. కెరెక్ నదిని దాటి క్రొత్త జర్మనుసేనలు రాకుండ రష్యనులు అడ్డగలిగినచో, నది దక్షిణ తీరమునున్న జర్మను సేన ఒంటరిగా చిక్కిపోవును. నదిదాటి శత్రుసేనలు సప్లయిలు రాకుండ రష్యనువిమానములు ధ్వంసము చేయుచున్నవి. జర్మనులను పారద్రోలి కొన్ని ముఖ్యమగు గ్రామములనురష్యనులు వశపరచుకొన గలిగిరి.

వరోనెజు రంగం

స్టాలిన్గ్రాడు నగరముపై జర్మనుల వత్తిడి తగ్గించుటకై వరోనెజు రంగములో "రష్యనులు భీషణముగా సంరంభించిరి. నాలుగు సైపులనుండి గొప్ప సేనలను బయలుదేరదీసి త్వరితగతి పురోగమనము సాగించుచున్నారు. డాన్‌నది పడమటి ఒడ్డున ముఖ్యమైన కొండలు కొన్ని వారికి స్వాధీనమైనవి. ఒక పట్టణములో ప్రవేశము లభించెను. ఈరంగంలోనున్న మరణించినవారును, ఖైదీలుగా చిక్కినవారును అగు జర్మనుల సంఖ్య 3 వేలకు తక్కువయుండదు.

లెనిన్గ్రాడు రంగం

లెనిన్గ్రాడును చుట్టుముట్టిన జర్మను సైనికవలయమును బయటినుండి ఛేదించుటకై సిన్యావినోలోని రష్యనుసేనలుగొప్ప ప్రయత్నమును ప్రారంభించినవి.

జర్మనునావల నష్టము

ఒక జర్మనుస్టెబోలు నాహకనావను జర్మను సైనికులను జేరవేయు 3 నావలను ఒక రష్యను జలాంతర్గాము ముంచివేసినది.

ఒడంబడికకై వివిధపార్టీల ప్రయత్నము

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:—

అన్ని పార్టీలవారు కలసి సూచనలు చేయుచో భారతప్రభుత్వము గాని, బ్రిటిషు ప్రభుత్వము గాని వానిని నిరాకరింప జాలరని లామెంబరు గావించిన సూచన లాబిలలో ఉత్సాహము కలిగించినది. ఒడంబడికకై సంభాషణలు జరుపుటకు గాను త్వరలో వివిధపార్టీలవారిని సమావేశపరుపు సభ్యులు సంకల్పించుచున్నారు.

అల్లరుల విషయమై మరల చర్చ

కాంగ్రెసు నాయకులఅరెస్టు అనంతరము జరిగిన అల్లరుల నడంచుటకు అధికారులు అవధరమైనచానికంటె ఎక్కువ బలప్రయోగము గావించిరను ఆరోపణలు జరిగినవి. ఈ ఆరోపణలను విచారించుటకు ప్రభుత్వమువారు విచారణసంఘము నేర్పరుపవలెనని కె. సి. నియోగిగారొకతీర్మానమునకు నోటీసిచ్చియున్నారు. ఈ తీర్మానముపై వచ్చేవారము చర్చజరుగును. అప్పుడు అల్లరులవిషయమై మరియొకసారి చర్చ జరుగును. ఇట్టి విచారణ సంఘమునకు ప్రభుత్వమువారు అంగీకరింపరని యూహించుచున్నారు. (అ. ప్రె.)

ప్రభుత్వము - పత్రికలు

(1-వ పేజి తరువాయి)

సంఘము తయారు జేసిన కొన్ని అంశములపై చర్చ జరిగెను.

మరునాడు సర్ రిచార్డుటాటవ్లాము గారు సర్ లెజినాల్డుమాక్స్వెలు గారికి స్థాయిసంఘ సభ్యుల రాయబారానికి జరిగిన చర్చలను క్రమపరుస్తూ ఒకలేఖ వ్రాసిరి. అందులో వార్తలను జరిగినవి జరిగినట్లుగా ప్రచురించుటలో గూడా ప్రభుత్వంవారి అజమాయిషీ ఉండవలసిన అవసరమును చెల్పుతూ, వాటిని ప్రచురించుటానికిముందు ప్రత్యేకంగా అందుకు నియమించు నధికారి పరిశీలించేటట్లున్ను, ఆ పరిశీలనలో బాధ్యతగల పత్రికా ప్రతినిధిగూడ తోడ్పడేటట్లున్ను యేర్పాటు జరిగిన మంచిదని తలంచుచున్నట్లు సూచించిరి. ఇకను సంపాదకీయ వ్యాఖ్యలు, వార్తల శిల్పికలు ప్రచురణ మున్నగువాటిలో నిరోధములు యేమి లేకున్నా కొంత హద్దుదాటి యెవరైనా పోయేటట్లయితే ప్రెస్ అడ్వైజరీ కమిటీలతో సంప్రదించు నాచారము ఫలవంతముగ నుండునెపుల అట్లే చేయుటకు ఆక్షేపణయుండ నక్కరలేదనియు, యీ అంశముల రాష్ట్ర ప్రభుత్వములకు తెలియజేసినట్లును వ్రాసిరి.

దీనిపై స్థాయిసంఘమువారు 28,29 తేదీలలో చర్చించి యింకను మరి కొన్ని అంశములపై వివరణ అవసరమున్నదని తెలియజేయుచు ఆగస్టు 29 తేది ఒకలేఖ వ్రాసిరి. అందులో అల్లరులను గురించిన వార్తలనే యేవిధంగా యే యే వర్గాలకింద విభజించెదరో ఆపట్టికను తయారుజేసి అన్ని రాష్ట్రాలకు అది ఒకటిగా నేవుండునట్లు, దానినే ఆధారంచేసుకొని స్పెషలు ప్రెసు అడ్వైజరు, రాష్ట్రములలోని ప్రెసు అడ్వైజరీ కమిటీలు పనిచేయునట్లు చేయవలెనని కోరిరి. ఇంకను పత్రికా ప్రతినిధుల సహకారమును గోరినపు డది సంపూర్ణముగ నుండవలెననియు, యిందు సంపాదకుల విచక్షణకు యెక్కువ ప్రాధాన్యమీయవలెననియు, నిరోధములను భారతప్రభుత్వమే పెట్టినందువల్ల వాటిని వారే రద్దుచేసి రాష్ట్రప్రభుత్వములకు క్రొత్త యేర్పాట్లను తెలియచేయవలెననియు కోరిరి.

దీనికి సెప్టెంబరు 2వ తేదీని సర్ రిచార్డుటాటవ్లాము గారు ప్రత్యుత్తరమిచ్చిరి. క్రొత్త ఉత్తరువులు ఆనరణలోకి వచ్చేరాష్ట్రములలో యేయే వార్తలను వేయవచ్చునో వేటిని వేయరాదో నిర్ణయించే అధికారి సంపాదకులు నియమించుసభ్యునితోకలసి పనిచేయవలెనని రాష్ట్రప్రభుత్వము లంగీకరించునటుల జేయుటయే తమ ఉద్దేశమని అందు తెలియచేసిరి. ఈపరిశీలన త్వరితముగ ముగియవలెను. వార్తలను కొన్నింటిని పరిశీలించి కొన్నింటిని పరిశీలించకపోవటమంటూ వుండదు. అయితే మొత్తంమీద యేవార్తలను పరిశీలించెదరో వివరముగా ఆ వుత్తరువులలోనే నిర్వచించెదరు. ఆవార్తల నేనిషంగా పరిష్కరించాలో అందులో కొంత సాయిలాపాయిలాగా వుండవచ్చు. క్రొత్త వుత్తరువులను జేసినపుడు పాతని రద్దుగను. రాష్ట్రీయ ప్రభుత్వము లేనైన వుత్తరువులను జేసిన యడల వారే వాటిని రద్దుజేయవచ్చును. ప్రస్తుతం అంతయు కొత్తగా ప్రారంభించుగోరిరి.

రాష్ట్రములలోని ప్రెస్ అడ్వైజరీ కమిటీలలో కొందరు సంపాదకులు యేకదృష్టితోనే ఉండేవారున్నారు. ప్రస్తుత పరిస్థితిలో అతివాదము ననుసరించేవారు గలరు. అటువంటి వారిస్థానే యెక్కువ సౌమ్యంగా యుండేవారిని నియమిస్తేమంచిది. ఈ మధ్య ఉత్తరువుల ప్రకారము చేసిన ప్రాసిక్యూషనులను రద్దుజేసే సమయంలో హామీ నీయలేరు. ప్రస్తుత పరిస్థితిని గురించిన వార్తలను కొన్నింటిని ప్రచురించటంలో నిరోధములున్నను పత్రికలు సక్రమమైన రాజకీయ ఉద్యమములను బలపరుప రావని నిరోధించుట లేదు."అని ఆ లేఖలో గలదు. ఢిల్లీ ఒడంబడికను రాష్ట్రీయ ప్రభుత్వములు ఆచరణలో బెట్టుటలో చాలా ఆలస్యము జరిగినందువల్ల అధ్యక్షుడు సెప్టెంబరు 9 తేదీని సర్ రిచార్డు టాటవ్లాము గారి కొకతంతి పంపుచు వెంటనే భారత ప్రభుత్వ ప్రకటన అవసరమనిన్ని, ఢిల్లీకమిషనరు ఆగస్టు 29 న చేసిన ఉత్తరువు యుక్తముగా లేదనిన్ని తెలియజేసిరి.

సర్ రిచార్డుటాటవ్లాముగారు 13 వ తేదీ ప్రత్యుత్తర మిస్తూ కేంద్రప్రభుత్వము, రాష్ట్రీయ ప్రభుత్వాలకు తిరిగి జ్ఞాపకము చేసినట్లును, ఢిల్లీలో జరిగిన యేర్పాట్లనను సరించి ప్రకటించుటకు యేర్పాట్లు చేయుచున్నట్లును తెలియజేసిరి. ఆ తంతి అధ్యక్షునకు 15 వ తేదీ రాత్రి చేరెను.

పోలీసు ఆవుటుపోస్టు కాల్చివేయబడుట

మదరాసు, సెప్టెంబరు 18:—

మదరాసు ప్రభుత్వం యిట్లు ప్రకటించుచున్నారు:—

తిన్నవల్లి జిల్లా కోయిల్పట్టి తాలూకా కడలంకుడి పోలీసు ఆవుటుపోస్టు 17వ తేదీన కాల్చివేయబడినట్లు ప్రభుత్వమువారికి తెలిసినది.

బెండరు నోటీసు

పుడిబియ్యం, ఉప్పుబియ్యం రెండు సరఫరా చేయుటానికి, బెజవాడ గ్రెయిన్ పర్చేజింగు ఆఫీసరుగారు 1942 సెప్టెంబరు 22 వ తేదీ సాయంత్రం 5 x॥ వరకు బెండర్లు తీసుకుంటారు.

బెండరుదారుడు తన బెండరుపాఠంలో యీదిగువ విషయాలను తెలియపరచాలి.

1. తాను ఒకొక్కరకానికి, యెన్నిటన్నులు సరఫరా చేయుగలిగేది.
2. ఆ ప్రాంతంలో, ఆరకం బియ్యానికి తెలుగులో యేమని పిలిచేది.
3. ఒక్క మణుగునకు యఫ్. ఒ. ఆర్. డెలివరీచేటు, తాను యే రైల్వేస్టేషనువద్ద డెలివరీ చేసేది.
4. బెండరు అంగీకరింపబడినదని ప్రకటించిన తర్వాత సరకు బెండరుదారుడు, వెంటనే, తాను సరకును సరిగా డెలివరీ చేయుగలవాడనని, ఒక కంట్రాక్టును వ్రాసియివ్వవలయును.

(సం) బి. మాధవరావు,
గ్రెయిన్ పర్చేజింగ్ ఆఫీసరు,
బెజవాడ, 16-9-42.

ప్రఖ్యాతిచెందిన సినిమాతార
ఎమ్. వి. రాజమ్మ
ఇట్లు చెప్పుచున్నది:—

"నా చర్మ సౌందర్య రహస్యమంతా చర్మ సబ్బుల మాయత్నమే. అవి జీవమును చర్మము పుష్టిపరచి చర్మమును నునుపుపేసి తళతళమని కాంతివంతం చేయును. చర్మ సబ్బుల మృదుమధుర సౌరభం అందరిని ముగ్ధులను చేయును."

(సం) ఎం. వి. రాజమ్మ.

వివరములకు:—
సౌత్ యిండియన్ సోపువర్క్సు,
జి. టి. మదరాసు.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసి
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

చర్మవ్యాధులకు
ఈ అద్భుతమైన ద్రవౌషధమును యిప్పుడే వాడుడు
మీరు నెత్తిమీదు దురద మొదలగు చర్మవ్యాధిచే బాధపడుచుంటిరా? అట్లయిన తక్షణమే డి.డి.డి. ప్రిస్క్రిప్షన్ (D.D.D. Prescription) సీసా నొకదానిని తెచ్చుకొనుడు. దద్దుర్లమీద కొలది చుక్కలు రాచిన దురదపోవును. దీనిసుగుణము తెలియని వారికి ఆశ్చర్యము కల్గించును. (D.D.D.) డి.డి.డి. ని దగ్గరుంచుకొనుడు.



అది గజ్జి, వ్రణములు, కురుపులు, మొటిమలు, చాకలిగజ్జి, డిల్లీపుళ్లు, ప్రేలుడు, తామర తడితరములకు దద్దుర్లు మొదలగువాటిని అమోఘముగా మాన్పును. మీ కెమిస్టువద్దగాని లేక బజారులోగాని ఒకసీసా తెచ్చుకొనుడు.

డిపో స్టాకిస్టులవద్ద టోకువ్యాపారము మాత్రమే.
జి. అర్థర్ అండ్ కో., (ఆస్ట్రేలియా) లిమిటెడ్. 28, అపాలో వీధి, బొంబాయి; జి. అర్థర్ అండ్ కో., (ఆస్ట్రేలియా) లిమిటెడ్. 4, మిడిల్‌టోన్, కలకత్తా; మాక్ డెవెల్ అండ్ కో., లిమిటెడ్. సెంట్రల్ రైల్ వీధి, మద్రాసు; యస్. జె. అండ్ జి. భజల్ ఎల్లాహి, పాత నేషనల్‌రోడ్డు, లాహోర్.

D.D.D. PRESCRIPTION
డి. డి. డి. ప్రిస్క్రిప్షన్

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి
అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదును. డయామెలిక్, 20 వశతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేత ఫార్సుచేయబడినది. తారతమ్యగరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కదనము తెగ్గించును.

అన్నిచోట్లను మంచి కెమిస్టులవద్ద దొరకును.

లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, యెస్ప్లనేడ్, మద్రాసు.

అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డయామెలినకు, పోస్టుబాక్సు, నెం. 55, ఢిల్లీకి వ్రాసుకొనుడు.

సెం. 280, వాల్‌టాక్సురోడ్,
పి. టి. మదరాసు.
శ్రీ కె. యస్. తిమ్మప్ప శెట్టిగారు,
ఆఫ్రికన్ షాప్ బిల్డింగ్స్, బెజవాడ.
శ్రీ కె. వి. రమణమూర్తిగారు,
గాంధిచౌక్, తెనాలి.

కుష్టు, బొల్లి వగైరా
మేహమన్పులు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము.
జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

జండు
బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియును, బలమును ఆరోగ్యమును నిచ్చును.

ధర బుడ్డి 1-కి రు. 0-12-0.
క్యాటలాగు కావలసినవారు ఈ క్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.
మదరాసు రాజధాని ఏజంట్లు:—
దావోదర్ అండ్ కంపెనీ,
92 పెరుమాళ్ మొదలివీధి, మదరాసు.

జండుకంపెనీ ఔషధములన్నియు అన్ని చోట్లను జండుఏజంట్లవద్దనే దొరకును.

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో సుడుసుడమనుబాధ, కూల, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచే ఏడ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కానీ ఆందోళన కవుసరమేమి? డాక్టర్లు చెప్పునట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బు లన్నింటికి దివ్యౌషధమయిన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడి బిడ్డ కడుపులో పేరుకొని కలిగించుచున్న బాధనుపోయి ఆమ్లము(Acid) తనవిరించి కడుపు శుభ్రపరిచి సురక్షితముగా బాధ నంతటిని ఇంటుచే తొలగింపవచ్చును!

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డ యొక్క పేగులను మెల్లగా కదిపి పకోలవిరేచనములతో కడుపును శుభ్రపరిచి నూతనమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈ సారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చిన ఒకటి లేక రెండు టీస్పూనుల ఫిలిప్సుమిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే యెంతటి లోబాధయైనను తీరి హాయిగా ఆడుకొనచుండునో చూడుము.

అన్ని మందుదుకాణములలోను కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia కొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేక విగ్రములుగా ఉపయోగపడును. ప్రతిసీసాతోను ప్రార్థి వివరములు పంపబడును. నేడే ఒకబాటిలునుకొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32 V

బహిష్టు, గర్భము ఏ కారణముచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గర్భస్థితుల్ని నిలిపివేయును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పర్యాప్తి" గర్భస్థితుల్ని నిలిపివేయును. ఆరోగ్యమును, చురుకు నడక స్రావమును కలిగించును. శాశ్వతముగా నుండుటకు రు. 3/- తాత్కాలికముకు రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు.
KAVIRAJ R. CHAKRAVARTHY,
14, Debendra Ghosh Road(A,P,M.)Calcutta
Phone South 308.

మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్షరసాయనశాల, ముక్త్యాల.

1 గంటలో యౌవ్వనము
రమణ విలాసిని
ఇది ధారణశక్తిని వృద్ధిచేసి వివాహజీవితపు పూర్ణ సౌఖ్యమును కలిగించును.
వెల రు 1.
మదనమంజరి ఫార్మసి, 184 సైదాపేటరోడు, మదరాసు.
ఏజంట్లు రాజమండ్రి: ఈశ్వరదాస్ అండ్ కో,
,, భీమవరం: టి. నారాయణమూర్తి అండ్ సన్సు
,, ఆకివీడు: కాశీపతి జెనరల్ స్టోర్సు.
,, మొలమంచిలి:—వి. టి. కృష్ణ అండ్ కో.

ఆరోగ్యమే మహాభాగ్యము! బ్లడ్-విటా
ఎల్లరకు అపాయమైన టానిక్
అన్ని బురుగులలోను దానిని సేవింపవచ్చును.
గవర్నమెంటు లేబొరేటరీలో కాశీరసాస్త్రవేత్తల పరిశీలింపబడినది.

అధ్యక్షుడు మధుసూదనరావుగారి
మెడికల్ రీసెర్చి లేబొరేటరీ
పి-23, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.
వెలలు:—
8 బా॥ బుడ్డి రు. 1/8
16 బా॥ బుడ్డి రు. 2/12

కొద్ది ప్రతులు మాత్రమే గలవు. త్వరపడుడు!!
అనుభవ హోమోపతి వైద్య చింతామణి
ఇందు రోగనిదానము, పదార్థగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్య విధానము, అనుభవ చికిత్సలు వేర్వేరు భాగములుగా లేటలెటరులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు, స్వల్పధరలు. రు. 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధ మియ్యవచ్చును. ఇట్టిది హోమోపతి వైద్య కళాశాలవారి పాఠ్య గ్రంథము. వైద్యులకు అత్యవసరమైన గ్రంథరాజము. నిరపాయకరమగు విధమున యింజెక్షను మందులు తయారుచేయు విధానము, యింజెక్షనుచేయు విధానము యిందు విపులముగా వ్రాయబడినవి. దీని వెల రు. 3-0-0.
N. B. కానీతము ధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.
హోమోపతి మెడికల్ హాల్, చోడవరం (S. O)
కిరాణాడకోటపాడు పోస్టు, విశాఖపట్నం జిల్లా.

కలరు కుంకుమ
సరస్వతి:—లక్ష్మమ్మగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీ మొహంలో కనిపిస్తున్నదే! ఏమిటమ్మా అది.
లక్ష్మమ్మ:—ఔనమ్మా! ఏమంటారా! మొన్న మా యింటాయన పెన్నపట్నం వెళ్లారగదూ! అప్పుడు టి. గురుస్వామిశెట్టిగారి కొట్లో కలర్ కుంకుమ కొనితెచ్చారు. అది చెట్టుకొన్నాను. అంచేత ఆకళ!
సరస్వతి:—ఆకలర్ కుంకుమ ఎక్కడ దొరకును?
లక్ష్మమ్మ:—టి. గురుస్వామి శెట్టిగారు
144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

భారత శాసనసభలో చర్చ

(1-వ పేజీ తరువాయి)

లేదని ప్రభుత్వమువారు చెప్పినదానితోనే సమీక్షనంతును. ప్రభుత్వము అన్ని పార్టీలకు బాధ్యులు కనుక ఇండియానుండి జెట్లిపోవలసినదని కాంగ్రెసు కోరు కోర్కెలను వారంగీకరింపరాదు. ఈ అల్లరులకు యెవరు బాధ్యులో యిప్పుడే నిర్ణయింప వీలులేదు. గాంధిగారి ప్రకటనలు అసందర్భముగానూ, పరస్పర విరుద్ధముగానుండెను. ఉద్యమము బారములో పూర్తియగునని సర్దార్ పటేలు చెప్పెను. ఉద్యమమునకు కాంగ్రెస్ ముందు సన్నాహములు చేసెనని యిందువల్ల స్పష్టమగుచున్నది. ప్రతిష్టంభన నివారించుటకు శాసనసభ్యులు ఒక ప్రణాళిక సూచింపవలసి యున్నది.

డా॥ అంబేడ్కారు

కార్మికశాఖ సభ్యుడగు డా॥ బి. ఆర్. అంబేడ్కరుగారు యిట్లు చెప్పిరి.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు గూర్చి, జాతీయప్రభుత్వము గూర్చి నేను ప్రస్తావింతును. "కాంగ్రెసువారు అహింసకు కట్టుబడియున్నారు గదా! వారిని అరెస్టుచేయకుండ నున్నచో తమ అనుచరులను దౌర్జన్యమునకు గడంగకుండ చేసెడివారని కొందరనుచున్నారు. కాని కాంగ్రెసువారి అహింసా విధానము చాలవరకు మారిపోయినది. కాంగ్రెస్ నాయకత్వమును అనేకసార్లు గాంధి మానుకొనవలసివచ్చెను. గాంధిగారి కండ్లు యెరుటనే కాంగ్రెసువాదులు హింసామార్గ నిరతులైరి. జయప్రకాశ్ నారాయణగారి వద్దనుండి దొరికిన కాగితములవల్ల గూడ ఈ విషయము స్పష్టమగుచున్నది. గాంధిగారి సత్యాగ్రహోద్యమము ఫార్సు అయ్యెననియు, సైతిక విజయములకు బదులు రాజకీయ విజయములను సాధింపవలెననియు జయప్రకాశ్ నారాయణగారు తన పత్రికలలో సూచించియుండిరి. విప్లవ పార్టీల నన్నిటిని సమ్మేళనము చేయవలెననియు, తమ ఉద్దేశ్యమును నెరవేర్చుటకు రహస్యముగా పనిచేసి, బందిపోట్లు చేయవలెననియు ఆయన చెప్పెను. కనుక కాంగ్రెసువారి దౌర్జన్యము హత్యలు నోటిమాటలేగాని హృదయపూర్వకము కాదు. ఈ కారణముచేత కాంగ్రెస్ నాయకులను అరెస్టుచేయవలసి వచ్చెను.

బాతీయ ప్రభుత్వము

ప్రస్తుత కేంద్రప్రభుత్వ కార్యనిర్వాహకవర్గము నిరంకుశ విధానమున కడమివ్వదు. సమష్టి బాధ్యతగూడ అందు కలదు. ప్రభుత్వ నిర్వహణ బాధ్యత గవర్నరు జనరల్-ఇన్-కౌన్సిలుదని ఇండియా ఆక్టు 33 సెక్షనులో కలదు. కార్యవర్గమునందలి ప్రతిసభ్యుడు గవర్నరు జనరలు సహోద్యోగియైయున్నాడు.

వీటో అధికారము

రాజప్రతినిధి "వీటో" అధికారము దేశక్షేమము, భద్రతకుమాత్రము సంబంధించి యున్నది. నిరంకుశ ప్రభుత్వమునకు బాధ్యతాయుత ప్రభుత్వమునకు భేదమేమి? నిరంకుశ ప్రభుత్వములలో వీటో అధికారముండును. బాధ్యతాయుత ప్రభుత్వములో వీటో అధికారముండును. వీటో అధికారము ఎవరి యందుండవలెను? ఈఅధికారము ఇండియా మంత్రిక్రింద నుంచకపోయినచో మరెవ్వరి క్రింద నుంచవచ్చును? ఇండియామంత్రినుండి ఈ అధికారము తొలగించుచో శాసనసభకే అట్టి అధికారముండవలెను. కాని ప్రస్తుతము యిది సాధ్యమా? ఈ సభ 9 సంవత్సరములనుండి అమలులోనున్నది. దేశాభిప్రాయమును సభ ప్రకటించుచున్నదాయని సందేహము కలుగుచున్నది. (ఐన, ఈ సభ నెంతకు సమావేశపరిచితిరి. ప్రతిపాదనకును మీరు చెప్పుదానికిని సంబంధము లేదు అను కేకలు) యుద్ధసమయమున ఒక శాసనసభను అన్నిపంథముల ప్రతినిధి సంస్థగా చేయ వీలుకానా? ఖంగారుపడి సరిగా ఆలోచింపజాలకపోవుటవల్లను అత్యవసరముగా పరిష్కరింపవలసిన సాంఘిక సమస్యను పరిష్కరించు నుద్దేశ్యము లేకపోవుటవల్లను చాలమంది జాతీయ ప్రభుత్వము కావలెనని కోరుచున్నారు. సాంఘిక సమస్య విషయమై ఒకంబడిక కుదురువరకు ఈ సభకు వీటో అధికారము సంక్రమింపజేయ వీలు లేదు.

కార్యవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులా

ఇండిపెండెంటు పార్టీ! నాయకుడుగా హుస్సేన్ భాయ్ లాంజీగారి రిట్లు చెప్పిరి.

సభ ప్రజల అభిప్రాయము ప్రకటింపదని అంబేడ్కరుగారి వచనము. రాజప్రతినిధిచే నియోజింపబడిన కార్యవర్గ సభ్యులు ప్రజాప్రతినిధులని చెప్పవచ్చునా? ఎంతమాత్రము కారు. వీటో అధికారము 6 వేల మైళ్లదూరమున నున్న ఇండియా మంత్రి క్రింద నుండెను. సభ ప్రజాప్రతినిధి సభ కానిచో క్రొత్త ఎన్నికలు జరిపి యుండవచ్చును. ఇది వరకునూడ ప్రభుత్వమువారు సభ వారి అభిప్రాయము కనుగొనకపోయిరి. క్రిప్సురాయబారముల సమయమున సభను తలవనైన తలవ లేదు. ఇప్పుడు దేశములో అల్లరులు జరుగుచున్నవి గనుక ప్రభుత్వము వారు సభ వారి నిర్ణయము కోరుచున్నారు. ఇది చాలా అన్యాయము.

ప్రతిష్టంభనము నివారించుటలో ప్రభుత్వమునకు తోడ్పడదలచిన పార్టీలకేకయులు కలవు. ఈ పార్టీల సహాయమును ప్రభుత్వం వారు గైకొనకపోయిరి. జనము ప్రతిష్టంభనను తొలగించుటకై సభవారొక ప్రణాళిక తయారు చేయవలెనని న్యాయశాఖ సభ్యుడు చెప్పినమాటలు నాకు పరమసమ్మతము.

ప్రస్తుతస్థితికి ప్రభుత్వ బాధ్యత

నేషనలిస్టు పార్టీ నాయకుడగు డా॥ శెనర్జీగారిట్లు చెప్పిరి:—

ప్రస్తుతస్థితికి కాంగ్రెసువారు కొంతవరకు బాధ్యులైనచో ప్రభుత్వమువారుగూడ అంతకంటె యెక్కువ బాధ్యులైయున్నారు. ప్రజాప్రతినిధుల సభను పిలువకపోవుటచేత దేశములో బ్రిటిష్‌వారిపై ప్రతికూల భావము హెచ్చెను. నిర్బంధవిధానమును వదలి సమాధానమార్గ మవలంబింపవలెను. ప్రభుత్వమువారు చేయదగినదానిని చేసిరి. ఇప్పుడువారు నైతికులగి రాజకీయవేత్తలకు తావొసంగవలెను. వివిధపార్టీలవారి సభను సమావేశపరిచి, అధికారము ప్రజల హస్తగతముచేయ ప్రయత్నింపవలెను.

నవాబ్ జాదా లికాయితాలీ

అంబేడ్కరుగారు చెప్పినది అమర్యాదకరముగా నున్నదనియు, ఎన్నికలు జరుపనందులకు బాధ్యత ప్రభుత్వమువారిది గాని సభవారిది కాదనియు ముస్లిం లీగు ప్రతినిధి నవాబ్‌జాదా లికాయతాలీగారు చెప్పిరి.

బ్రిటిషువారు వెళ్లిపోయిన మీదట గానీ రాయబారములు ప్రారంభింప వీలులేదని కాంగ్రెసువారు చెప్పియుండుటచేత మొదట లీగువారు కాంగ్రెసును సరియైన మార్గమునకు త్రిప్పవలెనని ఆయన కోరెను. స్వాతంత్ర్యము రావలసినచో హిందూ మహమ్మదీయ సఖ్యత అవసరమని కాంగ్రెసుకు నచ్చజెప్పవలెనని ఆయన చెప్పెను.

పాకిస్థాను

అధికార మెవరి కొసంగవలెనని గ్రహిత్సు ఆశించిన ప్రశ్నకు ప్రత్యుత్తర మొసంగుచు హిందూ ఇండియాను హిందువులకు, మహమ్మదీయ ఇండియాను మహమ్మదీయులకు యిత్తువలెనని ఆయన చెప్పెను.

అధికారములో తమకు పాలు లేకపోవుటచే తాము ప్రతిపాదనకు అనుకూలముగా వోటు చేయరని ఆయన చెప్పెను.

మహమ్మదీయులకు స్వయం నిర్ణయాధికారము నంగీకరించి,మహమ్మదీయులు మెజారిటీలో నున్న ప్రాంతములలో సంపూర్ణముగా స్వతంత్రమగు ప్రభుత్వముల నేర్పరుచుకొన నిచ్చుచో మేము తాత్కాలిక ప్రభుత్వములో చేరుదుము హిందువులీ విషయమాలోచింపవలెను. ఒక్క దేశములో బానిసలుగా నుండుటమేలా. రెండు భాగములలో స్వతంత్రులుగా నుండుటమేలా, మహమ్మదీయుల హక్కును హిందువులు అంగీకరించుచో దేశ స్వాతంత్ర్యము నెవ్వరు అడ్డజాలరని లికాయతాలీగారు చెప్పిరి.

ఆణేగారి ప్రత్యుత్తరము

జబ్బువల్ల హోంమెంబరు సభకు రాజాలకపోవుటచే ప్రభుత్వపక్షమున ఆణేగారిట్లు చెప్పిరి:-చర్చలో రెండు విషయములు స్పష్టమైనవి. (1) గాంధిమహాత్ముని, కాంగ్రెసు నాయకులను ప్రభుత్వమువారు అరెస్టుచేయుట సమంజసమేనని, అరెస్టుల అనంతరము ప్రభుత్వమువా రవలంబించిన వైఖరి సరియైనదని స్పష్టమైనది. (2) భారత రాజ్యాంగసమస్య.

అల్లరుల నడంచుట

అధికారులు అసాధారణస్థితి కెదురొక్కవలసి వచ్చెను. ప్రభుత్వమువారు బలప్రయోగము గావింపవలసి యుండిరి. ఇట్లు చేయుటలో స్థానికాధికారులకు కొంత స్వాతంత్ర్యమొసంగవలసి యున్నది. ఎక్కడనైన అవసరమైనదాని కంటె యెక్కువ బలప్రయోగము జరిగియుండినచో కంప్లెయింట్లను విచారించి, కష్టములను తొలగింతురు. అధికారుల ఉత్తరువు ననుసరించి, నాగపూరు వాస్తవ్యుడగు దేశపాండేగారిచే వీధులలోనుండి చెత్తయెత్తించిరని నియోగిగారు చెప్పిరి. ఇందువిషయమై జరిగిన విచారణవల్ల ఆరోపణలు అసత్యములని తేలినది.

చిట్టగాంగ్ శరణార్థులు

చిట్టగాంగు శరణార్థుల విషయమైగూడ ఆరోపణలు జరిగినవి. శరణార్థుల సంఖ్య 20 నుండి 30 వేలవరకు నుండెను. వీరికి అలవన్సులను నిర్ణయించుటకు కలెక్టరుక్రింద 12 ఆఫీసర్లు పనిచేయుచున్నారు. బర్మానుండివచ్చిన శరణార్థుల విషయమై ప్రభుత్వము అశ్రద్ధగాయుటలేదు. బోట్లు మాట్లాడు విషయమున చేసిన కంప్లయింట్లను సానుభూతితో విచారించుచున్నాము. 3 స్టీమరు సిపాయీలపై కంప్లెయింట్లు వచ్చెను. మేజిస్ట్రేటుసమక్షమున వాటి విచారింపబడుచున్నారు.

సభనుఅగౌరవపరుచుటద్దేశములేదు

సభను అగౌరవముచేయు నుద్దేశ్యము తనకు లేనంతమాత్రము లేదని డా॥ అంబేడ్కరుగారు నాతో చెప్పిరి. సభను అగౌరవం చేయు నుద్దేశ్యము ప్రభుత్వమునకు లేదు. సభ్యులు సలహాసంఘములలో నున్నారు. వారిపై నమ్మకములేనిచో వారిని సలహాసంఘములలో నెందుకు నియమింతురు? సభ్యుల తోడ్పాటుపై ప్రభుత్వమువారు అన్ని ప్రయత్నములు చేయుచున్నారు. మామూలుకంటె ముందే సభను సమావేశపరుచుటవల్ల ఈ విషయము స్పష్టమగాగలదు.

ప్రశ్న: ఆర్డినెన్సుల విషయమై యేమి చెప్పెదరు?

ఆణేగారు: అత్యవసరముగ చేయవలసిన పనులుండును. అప్పుడు శాసనసభను సమావేశపరిచి, చర్చలు జరుపుచో ఆలస్యమగును. కనుక ఆర్డినెన్సులద్వారా పనినిర్వహింపవలసి యున్నది.

కాంగ్రెసునాయకుల అరెస్టు

అరెస్టులు జరిగినప్పుడు, నేను ఢిల్లీలో లేను. అరెస్టుచేయుట పొరబాటేనని అప్పుడు నేను తలచితిని. కాని నా పర్యటనము సాగించి దేశములో అల్లరులు చేయుచున్న జనసమూహములను, జరిగిన నష్టమును సూచిన్పప్పుడు కార్యవర్గము వారు సమష్టిగా చేసిన నిర్ణయము సరియైనదే యని నాకు నిశ్చయమయ్యెను. నేను ప్రతికూలముగా వోటుచేసి యుండినచో గొప్పపొరబాటుచేసి యుండెడివాడ నని గూడ నేను తలచితిని.

రాజప్రతినిధితో మాట్లాడు నవకాశము మహాత్ముడునికి లేకుండచేయుట తప్పని కొందరనుచున్నారు. కాని యిది సరి కాదు. కాంగ్రెసు తీర్మానములో రాయబారములకు అవకాశమే లేదు. మహాత్ముడు రాజప్రతినిధిని కలిసికొని మాట్లాడినను ఫలితముండెడిదిగాదు.

వర్కింగ్ కమిటీ అ. భా. కాం. కమిటీ సమావేశముల మధ్య మూడువారము లుండెనుగదా ఈ మధ్య ప్రభుత్వమువా రేమియు చేయకుండ నెందు కూరకుండి రని ఆశ్చర్యగా రడిగిరి. ఇందుకు ప్రత్యుత్తరము సులభమే. వర్కింగ్ కమిటీ తీర్మానములు కేవలము సలహాలు. అ. భా. కాం. కమిటీ ధృవపరిచిన తరువాత నవి అమలులోనికి వచ్చును. కనుక వేచియుండెటిమి తీర్మానమువల్ల కలుగగల నష్టములను అ. భా. కాం. కమిటీకి తెలియజెప్పుటకు ప్రజాప్రతినిధులను పెద్దలేమిచేసి రని నేను మారుప్రశ్న వేయుచున్నాను.

జమ్నాదాసు మెహతా:—ఇట్టి ప్రయత్నములు జరిగెను.

ఆణేగారు భారతీయుల ప్రయత్నములే విఫలమైనచో తమప్రయత్నములు సఫలముకావని ప్రభుత్వమువారు తలచుటలో నాశ్చర్యమేమున్నది.

సభ్యులు తమఅభిప్రాయము తెలుపుటకు ప్రభుత్వమువారు అవకాశ మొసంగిరి. తమ వైఖరినిగూడ ప్రభుత్వమువారు స్పష్టము చేసిరి. కనుక పార్లమెంటరీ సంప్రదాయమునుసరించి వోటు వైకొనబడదు. సవరణలను సభ్యులు ఉపసంహరించుకొనవలె నని కోరుచున్నాను.

సవరణలు ఉపసంహరించు కొనబడెను. సభ సోమవారమువరకు వాయిదాపడినది.

త్వరలో గుణము నిచ్చు
యీ టానిక్ ఆహారముతో
మీ శరీరమును
తిరిగి బలపర్చుకొనుడు.
బలహీనముగా నుండి సన్నగా చిక్కిపోయినవారికి, ఖనిజ లవణములు, విటమిన్లతో తయారుచేయబడిన యీ ఔషధము క్రొత్త ఆరోగ్యమును, సత్తువను, బలమును చేకూర్చును.
అధికశ్రమ, మనోవ్యథ లేక నరముల అలసటవలన మీలోని ముఖ్య ఖనిజలవణములు, విటమిన్లు తగ్గిపోవుటవలన మీరు సన్నగిలి బలహీనమై, కృశించి, అలసిపోవుదురు. ఈ అమూల్యవస్తువుల తిరిగి ప్రవేశపెట్టుడు... మీ శరీరమును తిరిగి బలపర్చుకొనుడు... క్రొత్త ఆరోగ్యమును, బలమును పొందుటకు మీరు నూత్నమార్గమును కనుగొందురు.
ద్విసుణీకృతమైన ఆహారము మరియు అమోఘమగు టానిక్ అగుటవల్లనే యిది ఒక వరప్రసాదముగా నెంచబడినది. ఇనుమడినము మీకు ఆరోగ్యమునకు, బలమునకు—మీశరీరమును తిరిగి బలపర్చుటకు, శరీరమును, నరములను వృద్ధిచేయుటకు ఆవశ్యకమైన ఖనిజలవణములను, విటమిన్ "బి"ని సరియగు పాళ్లలో మీకు చేకూర్చును.
వైకెల్పులో కలిసిన ఆహారవిలువ అమోఘమైనది. ఇందుకు ఉదాహరణముగా, ఒక్క వారములో, 7 పౌనుల మాంసమిచ్చునంతలోహము, 73½ పౌనుల రేగుపండ్లు యిచ్చునంత భాస్వరము, 98 పౌనుల బనానాలు యిచ్చునంత కాల్షియం, 12½ పౌనుల తెల్లరొట్టె యిచ్చునంత 'బి' విటమిన్ యిచ్చును. 12ముఖ్యఖనిజలవణములతోను వైకెల్పునందు 9 లవణములు, అయోడిన్ ఆహారము కలదని గుర్తించుకొనుడు. మీకవసరమగు పోషణ-క్రొత్తఆరోగ్యమును, బలమును చేకూర్చును.
నేటినుంచే వైకెల్పును వాడుడు. దాని అమూల్యమైన పోషణ మీశరీరమునకు పట్టిన కొలది మీరెట్లు వృద్ధిపొందుదురని?..అలసట, సత్తువగా యెట్లు మారునది...బలహీనత బలముగా మారునది గమనించుడు. మీరు క్రొత్త ఆరోగ్యము, సత్తువతో తేజరిల్లుదురు. నేడే ఒక సీసా కొనుడు.
ఉచితము! ఉచితగ్యాలలో ఆనకు నేడే వ్రాసుకొనుడు. 'క్రొత్తఆరోగ్యము, సత్తువ, బలమును పొందుటెట్లు' అను ఉచితపు పుస్తకమును వ్రాయుడు. ముల్రోఅండ్ ఫిర్పు (ఇండియా) లిమిటెడ్. Dept. 5395-L-9; 15 మంకురామచెట్టివీధి, మద్రాసు. (Vielkp)

విలాసవటి
(నిగ్రహశక్తికి)
వృద్ధాప్యముకలవనగాని, దురలవాట్లవల్లగాని, అమితశ్రమవల్లగాని, నిగ్రహశక్తి తగ్గిపోయినవారికి యీమాత్రలు వరప్రసాదము వంటిది.
ఈ మాత్రలు వాడుటవలన, నిగ్రహశక్తిని బడసి, సంసారసౌఖ్యములను పూర్తిగా అనుభవింపగలరు.
అధైర్యపడక, తిరిగి యౌవనవంతు లగుడు.
20 మాత్రల డబ్బీ రూ. 1-8-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజెంట్లు:—శ్రీనివాస మెడికల్ స్టోర్సు, పాతబస్టాండు, బెజవాడ.

ముద్దువచ్చు క్షౌరములకు
కేరళ షేవింగ్ స్టిక్

SELLER'S LOTUS HONEY
సెల్లర్సు లోటస్ హనీ
రంగేటిమ్ము అన్నింటికి, పొటరాస్టు, పైతము అమోఘమైన చికిత్స. కిమిస్టు అందరివద్ద దొరకును. పుస్తకము ఉచితము. అనుకరణములు జాగ్రత్త—సెల్లర్సునే కొనుడు.
సెల్లర్స్ అండ్ కో, లిమిటెడ్., మద్రాసు.

మదనకామేశ్వరలేహ్యం

మేహము, నిస్కాక, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రమును వారించి మిక్కిలి వీర్యవృద్ధిని బలమును ధాతుపుష్టిని కలిగించును. 2 డబ్బీలు చాలును. 20 తులముల డబ్బి రు. 1/4
వి. పి. రు 0-7-0 క్యాట్లాగు యుచితము.
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం, పెరిదేపి,(నెల్లూరుజిల్లా)

రికార్డు
వాచ్ ప్రాక్టీస్‌లో నవీన సృష్టి

రెక్టాంగ్యులర్ ఆకారము
ఈ ప్రత్యేక రికార్డు గడియారములు చౌకధరలకు, బాగుగా పనిచేయుటకు, ప్రశస్తమైనవి. రికార్డుయొక్క యంత్రము దృఢము గానుండును, ఈ గడియారములు తయారుచేయుటలో మాకు గల అర్థశతాబ్దపు అనుభవము ఋజువగును.
ప్రశస్తమైన లెదర్ కూపెంటు, 15 మంది వ్యక్తులలో జాబితాలు చేయబడినది. గ్రేనైట్ ఫ్యాక్టరీ, పుట్టి పెంపు గల డుమ్ డుమ్ లాంటి శబ్దము.
మూడు సంవత్సరములు గ్యారంటీ
10 సంలీములు రోల్డుగోల్డు
5¼''' సైజు స్త్రీలకు రు. 65
7¾''' సైజు పురుషులకు రు. 80
వ్యాపారపు పట్టీలు ఉచితము
KHADER & YOUSUF BROS.,
Govt. Contractors.
58-59, Rattan Bazaar Road,
MADRAS.

దీనిని మీరు తప్పక చదువవలెను! ముఖ్య హెచ్చరిక!!
లక్షలకొలది జనులకు ఉపయోగపడుచున్నది
అదృష్టవశాత్తుగ పెపావరులో ఒక మహాత్ముని దర్శించుభాగ్యము నాకు గలిగినది. నా మీద అతనికి కరుణ గలిగినది. నేను అతనికి నా దేహస్థితిని పూర్తిగా, వివరముగా తెలిపితిని. ఆ మహాత్ముడు నాయందు కనికరించి, సేవించుటకు ఒక మందును, పైపూతకు ఒక మందును తయారుచేయు పద్ధతిని చెప్పిరి. నేను, అట్లే యాలికలను తెచ్చి, అతని యెదుటనే పై రెండు మందులను తయారుచేసి, ఉపయోగించుటకు మొదలు పెట్టితిని.
7-వ దినమే నాయందు క్రొత్త యౌవనము గలిగింది. కొన్ని మోతాదులును సేవించిన వెంటనే యింద్రియ స్కలనము నిలిచెను. అయినను మహాత్ముడు చెప్పిన విధముగ 21 దినములు మందు సేవించితిని. దినమునకు 4 శేరులపాలు తీర్థము చేసుకొనశక్తి గలిగెను. కండ్లలో ప్రకాశమును ముఖమునందు వర్చస్సు గలిగెను. బలము, వీర్యశక్తి పొందినాను. ఈ మందును యింకను అనేకులకు యిచ్చి పరీక్షించుటచే యిది ఒక దివ్యౌషధమని ఋజువయ్యెను.
యౌవ్వనమిచ్చు మాత్రలు 21 దినములకు రు. 3/- పైపూతకు ఉపయోగించు తైలము రు. 3/8/-
వీటియందు హానికలుగజేయు మందులు చేర్చలేదు. ముప్పలివాడు ఉపయోగింపతగినది. విదేశ ఆర్డరులతో అడ్వాన్సు పంపవలయును.
గ్యారంటీ:—ఈ మందుచే మీకు గుణము కలుగనచో మందు ధరను మీకు వాపసు చేసెదను. వేలకొలది డాక్టరులు దీనిని శిఫారసు చేసెదరు.
ముఖ్య గమనింపు:-నరముల బలహీనతచే బాధపడుచున్న ఒకరోగికి మీ ధాతుపుష్టిమాత్రలను వాడి, అవి మిక్కిలి గుణవంతమైనవిగా తెలుసుకొంటిని. ఆరోగికి మిక్కిలి తృప్తికరముగా నయమైనది.
మేనేజరు, మైమూగజైను, మద్రాసు:—నేను బాటాలలోని డర్-యుల్-షాఫా గోలియన్ కార్యస్థానమును చూచి సంతసించితిని. వేలకొలది యోగ్యతాపత్రములను చూచితిని.
డాక్టర్ ఎస్. కే. యిమాం, ముస్సైనాబాద్:—ఈ ఔషధము పోయిన ధాతుపుష్టిని తిరిగి చేకూర్చును.
డి. డబ్లియు. నారిస్ గారు, పూనా:—ఈ ఔషధము, ప్రశస్తమయినదిగా కనుగొనబడినది.
హకీం అండ్ వైద్, పిటి. ఎ. డి. శర్మ, బిలాట్ షరీఫ్:—కుర్రతనపుచేష్టలవలన కలిగిన సంకటములకు యీ ఔషధము గ్యారంటీయైన నివారిణి. ఈ ఋతువు అయితనను విపక్షణలేకుండ యెప్పుడు వాడవచ్చును.
హకీం ఎ. హౌద్, ఖాన్, జహంగిరాబాదు:—అతిమాత్రవ్యాధికి, ధాతుపుష్టిలోపమునకు మీ ఔషధము అద్భుతముగా పనిచేయును.
కె. ఎల్. గుప్తాగారు, బి. ఏ., కరాచీ:—ఈ ఔషధము నా తూకమును హెచ్చించినది. ఇది మంచి దృష్టిని వృద్ధిచేయును.
వివరములకు:—మానేజరు: The Manager,
DARUL - SHAFA GOLIAN (REGD.) A. P. M. BATALA. PUNJAB.
డరుల్ - షాఫా గొలియన్ (రిజిష్టర్డు) ఎ. పి. యం., బాటాల, పంజాబు.

పరిస్థితులు చక్కబడినపుడు రవాణాలు ప్రారంభింపబడును.

వాటికి ఎట్టి స్వాగత మివ్వబడును!

HUNTLEY & PALMERS BISCUITS

READING • ENGLAND ESTABLISHED 1826

మా రబ్బరు వస్తువులు

రబ్బరుగుడ్డ
వేడినీళ్లసంచి
మంచుగడ్డసంచి
గాలివరుపులు
గాలితలగడలు
గాలిగుమ్మటములు
గాలికుషన్లు
గం బూట్లు
వగైరాలు

బహుకాలము మన్నవి, నమ్మకమైనవి, వెలను ధరలు చాల సరసము

డక్ బాక్ వాటర్ ప్రూఫు

కోరువారికి క్యాటలాగు ఉచితము జాబులు యింగ్లీషులోనే వ్రాయవలెను.

BENGAL WATERPROOF WORKS
(1940) LTD.

ఫ్యాక్టరీ అండ్ హెడ్డాఫీసు:—పనిహతి, 24 పరగణాలు. (బెంగాల్)
కలకత్తా ప్రదర్శనశాలలు:—13, చౌరంగీ అండ్ 86, కాలేజిస్ట్రీట్, కలకత్తా.
బొంబాయి బ్రాంచి:— 377, హారన్ రోడ్డు, ఫోర్టు, బొంబాయి.
నాగపూరు సేల్సుడిపార్టుమెంటు:—ఆభ్యంకర్ రోడ్డు, సీటాబుల్డి.

వాసననుండియే
దాని పేరును చెప్పగలను—అది

నరసూస్ కాఫీ

త్వరలోనే కలకత్తా, బొంబాయి, ఢిల్లీ, రంగూన్, కొలంబోలలో బ్రాంచీలు స్థాపింపబడును.
మిగతా వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు.

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
ఫాక్టరీలు: మదరాసు; సేలం. MNCK 8/-

సాముదాయిక జరిమానాలు

వివిధరాష్ట్రములలో విధింపబడుట

ఆర్. యస్. పండిట్‌గారి అరెస్టు

అలహాబాదు, సెప్టెంబరు 19:— నేటిదినం ఉదయం పోలీసువారు ఆనంద భవనమునకు వచ్చిన ఆర్. యస్. పండిట్ గారిని అరెస్టుచేసి నయిని సెంట్రలు జెయిలుకు తీసికొనిపోయిరి.

బెంగాలులో జరిమానాలు

కలకత్తా, సెప్టెంబరు 18:— బరడ్వాన్ జిల్లాలో కుల్నా మునిసిపాలిటీ ప్రాంతీయులపై రూ. 30 వేలు, ఢక్కా జిల్లాలో గండారియా గ్రామవాసులపై రూ. 5 వేలు మూర్షిదాబాదు జిల్లాలో బెల్డాంగ గ్రామవాసులపై రూ. 5 వేల బెంగాలుప్రభుత్వము సాముదాయిక జరిమానాలు విధించినది. కుల్నా మునిసిపాలిటీలో మునసబుకోర్టు, రైల్వేస్టేషను, పోస్టాఫీసు మున్నగు ప్రభుత్వఆస్తికి విశేషనష్టం కలుగజేయబడెను. తతిమ రెండుచోట్లలో రైల్వే స్టేషనులు నష్టపరుపబడెను.

పోలీసుశోదాలు

కలకత్తా, సెప్టెంబరు 18:— పోలీసులు నేడు కలకత్తా నగరంలో 8 చోట్ల సోదాలు జరిపి 5 మందిని అరెస్టు చేసిరి. కలకత్తాలో పరిస్థితి శాంతంగా నున్నది.

బరడ్వాన్‌లో కోర్టు జరుగుచుండిన సమయమున విద్యార్థులు సివిలుకోర్టు మీద కాంగ్రెసు జెండా ప్రతిష్ఠించిరి. మునిసిపలు స్కూళ్ల మీదను, రాజాకాలేజి భవనంమీద కూడా యీ జెండాలు ప్రతిష్ఠింపబడెను.

టాల్టోలాలో 15 అరెస్టులు

ఢక్కా, సెప్టెంబరు 16:— పోలీసు లాఠీ బహిరంగసభను నిన్న టాల్టోలాలో చెదరగొట్టి 15 మందిని అరెస్టుచేసిరి.

ప్రముఖ కాంగ్రెసువారులు డా॥ ఇంద్ర నేనుతో పాటు శ్రీమతి ఆపాలత నేనుగార్లుకూడా అరెస్టు గావింపబడిరి. మరొక చోట బహిరంగసభ జరిపినందుకు మరి నలుగురు, ఊరేగింపులు జరిపినందుకు 11 మంది అరెస్టు చేయబడిరి.

అసాము

ముస్లిముల అరెస్టు

సిల్హెటు, సెప్టెంబరు 16:— సిల్హెటులో యీవారాళ కోర్టుల ముందర పికెటింగు చేసినందుకు యిద్దరు జమయత్ ఉల్ ఉలేమా వర్కర్లు అరెస్టు చేయబడిరి.

ఉత్తర సిల్హెటు లోకలు బోర్డు సభకు యీవారాళ కాంగ్రెసు సభ్యులు హాజరు కాలేదు.

ప్రభుత్వప్రకటన

బీహారు

పాట్నా, సెప్టెంబరు 17:— పత్రికా ప్రకటన యిట్లు వెలువడుచున్నది.

సాంతాల్ పరగణాలలో కొందరొక గ్రామంలో సభ జరుపయత్నించిరి. గ్రామస్థులే ఆక్షేపించగా వారి ప్రయత్నం సాగలేదు. ఆగస్టులో విధ్వంసకచర్యలు చేసిన వారిని 88 మందిని పోలీసులు అరెస్టుచేసిరి. ఆరావద్ద రైలు మార్గం అడ్డులేకులు తొలగించినందుకు సెప్టెంబరు 12 వ తేదీని ముగ్గురు అరెస్టుచేయబడిరి.

గయాలో కర్ఫ్యూ ఉత్తరువు సెప్టెంబరు 11 నుండి రద్దు చేయబడెను. రైల్వేలైను ఛెడగొట్టుచుండగా గత 9 వ తేదీని పలామోజిల్లాలో 6 మంది అరెస్టు చేయబడిరి.

బొంబాయి

అహమ్మదాబాదు

మునిసిపలు గుమాస్తాల నమ్మె

అహ్మదాబాదు, సెప్టెంబరు 18:— నిన్నటికంటే నేడు ఎక్కువమంది మునిసిపలు గుమాస్తాలు పనికివచ్చారని జిల్లా మేజస్ట్రేటు ప్రకటించెను.

టెక్స్టైలు యూనియను ఆఫీసరు శ్రీ సోమనాథ్ దావేగారు అరెస్టు చేయబడిరి.

అహమ్మదాబాదులో బాంబుప్రేలుడు

ఎల్లిస్‌బ్రిడ్జి వంతెనవద్ద నిన్నరాత్రి జరిగిన బాంబుప్రేలుడుకై 36 గురు అరెస్టు చేయబడిరి. కాని వారిని తరువాత వదిలివేసిరి. ఆస్థలమున రెండు బాంబులు రైల్వేవంతెన మీద నుంచబడెను అందొకటి ప్రేలినదని తెలిసెను.

మధ్యరాష్ట్రం

సాముదాయిక జరిమానాలు

నాగపూరు, సెప్టెంబరు 18:— అకోలాజిల్లాలో రెండు గ్రామాలపై 2600 రూపాయలు, సలాపంగాబాదు జిల్లాలో మూడు గ్రామాలపై 1300 రూపాయల సాముదాయిక జరిమానాలు విధింపబడెను.

న్యూఢిల్లీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 18:— కొహాట్ సర్కిస్ ప్రాంతంలో నొక తహసీలులో మంటలు కన్పించగా దానిని కొందరు సోల్జర్లు ఆర్పివేసిరి.

కొహాట్ సర్కిస్‌లో నొక కాంగ్రెసు వాదియింటిని పోలీసులు సోదాచేసి ఆతనిని అరెస్టుచేసిరి.

సంయుక్తరాష్ట్రం

సాముదాయిక జరిమానాలు

లక్నో, సెప్టెంబరు 18:— గోరఖ్పూరు జిల్లాలో కొన్ని ప్రాంతాల మీద రూ 10 వేలు మట్టాజిల్లాలో కొన్ని ప్రాంతాలమీద రూ 30 వేలు, మొరదాబాదు జిల్లాలో కొన్నిప్రాంతాలమీద రూ 10 వేలు, సాముదాయికజరిమానాలు విధింపబడెను.

లక్నో యూనివర్సిటీ

లక్నో యూనివర్సిటీ కార్యవర్గమువారు నగరపరిక్షేత్రములు అభివృద్ధియగుచున్న కారణమున లక్నోయూనివర్సిటీ మళ్లీ తెరిచేందుకు తేదీలు నిశ్చయించుటకు వైస్‌ఛాన్సలరుకు అధికారమిచ్చిరి.

ఇన్కంటాక్సు ఆఫీసు తగులబెట్టుట

ఆగ్రా, సెప్టెంబరు 18:— నిన్న సాయంత్రం సుమారు 5 గంటలపుడు ఒక గుంపు ఆగ్రా ఆదాయపన్ను ఆఫీసును దాడిగావించి దానికి మంటపెట్టిరి. ఫైరు ఇంజనుతరువాత వచ్చి మంటలనార్పెను. విశేషనష్టం కలిగినదని యెంచబడుచున్నది.

సింధురాష్ట్రం:

కరాచీలో పికెటింగు

కరాచి, సెప్టెంబరు 18:— విద్యార్థులు స్థానిక కళాశాలలను పికెటింగుచేసి ప్రొఫెసర్లు విద్యార్థులు వాటిలో ప్రవేశించనట్లు చేసిరి. ఆకారణంవల్ల కళాశాలలు నేడు మూయబడెను.

నిన్న సాయంత్రం అరెస్టు చేయబడిన బాలికలు తరువాత వదలివేయబడిరి.

సరిహద్దు రాష్ట్రం:

పెషావరులో పికెటింగు

పెషావరు, సెప్టెంబరు 18:— పెషావరు కంటోన్మెంటులోని స్కూళ్లు వరుసగ రెండోరోజుగా నేడుకూడా మళ్లీ పికెటింగు చేయబడెను. కాని నగరమున గల పాఠశాలలు మామూలుగా పనిచేసెను.

బన్నూలో పికెటింగు కొంత తగ్గినట్లును ఎవరిని అరెస్టుచేయనట్లును అధికారులు తెలిపిరి.

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌గారు అబటాబాదునుండి యీవారాంతమున రాగలరు. వారు మళ్లీ సర్దార్యాబ్‌లో మిత్రులను కలిసికొని ఆలోచనలు జరిపెదరు. పెషావరులో నిన్నరాత్రి మాజీఆర్థికమంత్రి శ్రీ బంజారామ్ గాంధి, మహమ్మద్ యూసస్, శ్రీ గోపాల్దాస్ భేరాగార్లు బహిరంగసభలో మాట్లాడిరి.

బెంగుళూరు సంపాదకులకు బెయిలు

బెంగుళూరు, సెప్టెంబరు 18:— అరెస్టుచేయబడిన అయిదుగురు బెంగ్లూరు పత్రికల సంపాదకులు 500 రూ. పూచీ బాండ్లు యిద్దరు హామీదార్లను నొసగి బెయిలు పొందవచ్చునని మైసూరు హైకోర్టు న్యా॥ సింగారవేలు మొదల్యారుగారు నేడు ఉత్తరువుచేసిరి. ఈ బెయిలు కాలములో వారు పత్రికానిర్వహణ కార్యము చేయరాదని విధింపబడెను. వీరికి బెంగ్లూరు నగర మేజిస్ట్రేటు, సెషను జడ్జీలు బెయిలు నిరాకరించియుండిరి.

ఉద్యోగుల మార్పులు

మదరాసు, సెప్టెంబరు 18:— డి. పూర్ణయ్యగారు, మదరాసు ఏరియా మెయింటెనన్సు ఆఫీసరుగ నియమింపబడిరి.

జె. శివానందంగారు పడమటి గోదావరి డిప్యూటీకలక్టరుగను, అక్కడనున్న ఎం. రామానుజదాసు నాయుడుగారు, ఏ. గోదావరి లాండు కోలసైజేషను స్పెషలు డిప్టీ కలక్టరుగను నియమింపబడిరి.

ఇండియన్ ఫైర్ ఆర్ట్సు సంఘము:— పై సంఘమువారి యాజమాన్యమున రేపు ఆదివారము (20-9-42) సాయంత్రము 5-30 ఘంటలకు గోఖ్లే హాలులో కోకిలగాన శ్రీమతి యం. యస్. సుబ్బులక్ష్మి, వరహూర్ ముత్తుస్వామి అయ్యర్ ఫిడియల్ తంజావూర్ మేస్టర్ మూర్తి మృదంగ వాద్యములతో పాటకచ్చేరి గావించును.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 19:—		12-30 ఓ.
పవరను 1-కి	(టోకుధర)	42-12-0
పవరను 1-కి	(చిల్లరధర)	42-14-0
పెట్లా బంగారు	(తులం)	57-11-0
గోల్డుసూనా తులము 1-కి		57-2-0
సీమవెండి తులము 100-కి	(రెడి)	92-0-0
బారు వెండి	,, (బాయి)	
వెండి తులం	1-కి	0-15-0

పోలీసుస్టేషనులో దొంగతనము

ప్రొద్దుటూరు మునిసిపాలిటి తీర్మానం

తపాలరన్నరు ఎదిరింపబడుట

(మా విలేఖరులవద్దనుండి)

బళ్లారి, సెప్టెంబరు 17:— 14 తేదీ రాత్రి రేకట్ల పోలీసుస్టేషనులో చోరీజరిగినట్లు తెలిసినది. రెండు తుపాకులు, ఖజానాపెట్టెలో కొంతపైకము పోయినది. నిన్న ఆ స్థలమునకు వెళ్లిన వి. సుబ్బరాయనుగారు మున్సిఫు గ్రామస్థులను పట్టుకొనినట్లును, కొంత ఆస్తి ఒకబావిలో కనబడినట్లును తెలియుచున్నది.

ఈ సందర్భమున ఇద్దరిని అరెస్టుచేసిరి. విచారణ జరుగుచున్నది

హిందూపురము విద్యార్థుల సమ్మె

సెప్టెంబరు 16:—స్థానిక వున్నత పాఠశాలలోని విద్యార్థులు నిన్నటి రోజునుండి పాఠశాలకు వెళ్లుట మానివేశారు. నిన్నటి రోజు సుమారు సగముమంది విద్యార్థులు మాత్రమే వెళ్ళియుండిరి. నేటిరోజుకూడా కొంత తక్కువ మంది (నిన్నటికన్న) పాఠశాలకు హాజరయియున్నట్లు తెలుస్తున్నది. విద్యార్థులు శాంతియుతంగా సమ్మె సాగిస్తున్నారు.

అనంతపురమునుండి వచ్చిన రిజర్వుపోలీసువారు పాఠశాలవద్దను, తదితర ముఖ్య వీధులలోను కాపలా కాస్తున్నారు.

వెంటపాడు విద్యార్థుల కేసు

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 17:— ఆగస్టు 19 తేదీని వెంటపాడులో జరిగిన అల్లర్ల సందర్భంలో అరెస్టయిన విద్యార్థులపై కేసు (వివరాలిదివరకే ప్రకటింపబడెను) కొవ్వూరు సబు డివిజనలు మేజస్ట్రేటు కె. రాజరత్నం నాయుడుగారు నేటితో ప్రాథమ్యాను డి ఫెన్సు వగైరా సాక్ష్యాలు విచారణ పూర్తిచేశారు. తీర్పు రేపువెల్పెదరు

ఈ కేసులో ఒకటవ ముద్దాయి బేతిరెడ్డి సత్యనారాయణరెడ్డిగారు ఈకేసులో విద్యార్థులకెట్టి సంబంధము లేదనియు, తానే బాధ్యుడననియు చెప్పుచు నేర మంగీకరించెను.

వరదా బ్రహ్మానందం, మందలపర్తి సారంగపాణి, దుర్గాప్రసాదరావు, చిలకూరి వీరభద్రయ్య, వెంటపాడు హైస్కూలు (విద్యార్థులు) తాడేపల్లి సుపటయ్య (నిమ్నజాతి క్రైస్తవ) గార్లు నేరముచేయలేదని చెప్పిరి. (స్వ. వి.)

ధర్మవరము

సెప్టెంబరు 17:— నేడు, నిన్న యుదయమున నిచట ప్రభాత్ థేకేలు జరుపబడెను. తాలూకాఫీసు సమీపమున పెట్టుపైనను, గ్రామచావడి మాతృమందిరముల పైనను జాతీయ పతాకము నెవరో యుంచియుండగా పోలీసువారు వానిని లాగివైచినట్లు తెలిసినది.

కడప

సెప్టెంబరు 19:— సిద్ధవట్టం, బద్వేలు మధ్య కడచిన బుధవారంనాడు తపాలసంచిని తీసికొనివచ్చుచున్న పోస్టులరన్నరు ఎదిరింపబడెనని వార్తవచ్చినది. రన్నరును ఎదిరించినవారు తపాలసంచిని స్వాధీనపరచుకొని సీళ్లనుతీసి అందులోనున్న రెండు చిన్నసంచులను విడివిడిగ పారవైచిరి. సంచులలోనున్న సామానులకెట్టి నష్టము కలుగలేదు.

జమ్మలమడుగు

సెప్టెంబరు 18:— యిచ్చట సబ్‌జైలులో నుంచబడిన శ్రీ బి. రామశాస్త్రిగారు 9-9-42 తేది బళ్లారి అల్లీపురం జైలుకు పంపబడిరి.

పులివెందుల తాలూకా బుచపనూరు అవుటుపోస్టుకు టపా తీసుకొనిపోవుచుండిన రన్నరును కొందరు 14 తేది వుదయం ఎదిరించి కట్టివేసి టపా సంచిని కాల్చివేసినట్లు తెలియుచున్నది.

ఆదవానిలో అరెస్టులు

సెప్టెంబరు 17:— ఇప్పటికీగ్రామమున 10 మందిని, ఇండియా సంరక్షణచట్టము క్రింద అరెస్టుచేసినారు. వీరిలో 70 సంవత్సరముల ముదుసలి, స్త్రీ యున్నది.

ప్రొద్దుటూరు మ్యునిసిపాలిటీ

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 17:— ఈ యూరి పురపాలక సంఘముయొక్క సాధారణ సమావేశము వైస్‌చేర్మెన్ శ్రీ కె. ఆనందరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. మామూలు కార్యక్రమము జరిగిన తర్వాత శ్రీ వి. శ్రీనివాసరావుగారను, శ్రీ టి. శ్రీరాములు శెట్టిగారును, కాంగ్రెసు నాయకుల అరెస్టువిధానముపై ప్రభుత్వము వారి చర్యను నిరసించుచు తీర్మానము తెచ్చిరి. అధికసంఖ్యాకులు మెంబర్లచే తీర్మానము నిరాకరింపబడుటచే వీగిపోయెను.

శరీరమునకు సంబంధించిన విధులను ప్రతిరోజు సక్రమముగా నిర్వర్తించినయెడల ఆరోగ్యము బాగుగా నుండునని ప్రజలు తలంతురు. కాని ఆరోజులు గడచిపోయినవి. మానవుడు భుజించు ఆహారములో నుండు పదార్థవ, తాను పగలెల్ల పడ్డ శ్రమ, ఆదుర్దాల వలన కల్గిన బడలికను పోగొట్టగలంతే బలవర్ధకమైనది గాదు.

కృశించిపోకుండుటకు, వైవాహికజీవితములోని ఆనందమును పూర్తిగా అనుభవించుటకు "నిక్సోల్"ను వాడుడు.

"నిక్సోల్" స్త్రీలకొరకుగూడ తయారు చేయబడి అదేశరీరము, అదేమోస్తరు ప్యాకింగులలో అమ్మబడుచున్నది. దీనిని గర్భధారణకాలమందును, ప్రసవానంతరముగూడ వాడవచ్చును.

పెద్దపైజు రు. 8, చిన్నపైజు రు. 3.4.

పోస్టేజి అదనము.

త్వరితముగా అద్భుతఫలముల నిచ్చుటకు 'ప్రత్యేక నిక్సోల్' బహు ప్రశస్తమయినది.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:—

NASH & ELLIS,
Prospect Chamber ANNEXE,
FORT, BOMBAY.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసారులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయ పర్వత వనమూలిక లతో ముసలితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

గుణములేనిదో డబ్బు వాపసుచేయుము. గంటలో వీర్యమును గట్టివరచి ఉల్లాసము కలిగియుండు. 60 మాత్రలు రు. 5, ఔషధములు పెంపిడ్ క్రీమ్ రు. 3 సీసా (పైకాతాలు)

Dr. A. S. Murthy, Chicacole.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము.

లివర్ & ప్లీహము నుండి లివరైట్సుతో కాపాడుడు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: ఏలూరు పో॥ గోదావరి.

మీకు జీర్ణశక్తి బాగుగా యుండినచో, మీరు హాయిగా భుజించగలరు. మీకడుపు ఆరోగ్యస్థితిలోనుండి సరిగా పనిచేయునప్పుడే జీర్ణశక్తి బాగుండును.

కాని మీకడుపు సరిగా పనిచేయనప్పుడు, అజీర్ణము యేర్పడును. రకరకములబాధ ఉత్పత్తియగును.

బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated Magnesia' అజీర్ణమును క్షణములలో పోగొట్టును. మామూలు జీర్ణశక్తి చేకూర్చును.

బైసురేటెడ్ మెగ్నీషియా

S. I. 4

గర్భ నివారణకు, దంపతి-కలహ, పాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా ఆపుటకు రు. 4-4-0. తాత్కాలికముగా రక్షా మూలములకు రు. 1-4-0.

బహిష్టు ప్రసవము, కలుపబడియున్న ప్రసవము, 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. శాంతిప్రక్రియకూడ తీసికొనబడును. ఆర్డరిచ్చేటప్పుడు మూర్తు కరపత్రమును చూడుడు. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaigurl)
Branch:70. CORNWALLIS ST, Calcutta.

అశోకా అమ్లాహార్ ఆయిల్

కురులనుపెంచి మెదడునుబల్లగానుంచును

విజయాకెమికల్ మద్రాసు

నేను హెచ్చరించుట

పాసింగ్ షో

సిగరెట్లనే కొనుము.

ఇతర పోలిక సిగరెట్లను వదలుము.



ఇవి ఆరోగ్యశాస్త్రప్రకారం శుద్ధిచేయబడి పరిశుభ్రముతోను అసలు కార్కు టిప్పుతోను తయారుచేయబడినవి. ఇవి ఏవిధమైన చెబ్బరలేనివి.

● పాసింగుషో సిగరెట్లు ఆరోగ్యమైన టానిక్కువంటి గుణము కలవి. వీటిలో ఉపయోగించియుండు వర్జినియా పొగాకు మీ బలహీనతను తీర్చి నరముల కన్నిటికిని బలమును కలిగించును. ఈ సిగరెట్లను పీల్చుటచే మీరు అత్యానందమును పొందుదురు.

10 సిగరెట్లు 2½ అణాలు.

GOLDEN IN COLOUR GOLDEN IN QUALITY

PSC/69

Printed & Published by S. Sankara Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.